## ముఖ్యమంత్రికి రాజన్న ప్రసాదం



2లో...


# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 1, ఫిబ్రవరి 2024 | 8 పేజీలు


# రాజన్న ఆలయ అభివృద్ధికి రూ. 20 కోట్ల నిధులు విడుదల

2 లో..



- ఎమ్మెల్యేగా గెలిచిన రెండు నెలల లోపే ఆలయ అభివృద్ధిపై ఎమ్మెల్యే దృష్టి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఆలయ అభివృద్ధిపై సమీక్ష సమావేశం
- ఆలయ అభివృద్ధిపై ముఖ్యమంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- త్వరలోనే ప్రారంభం కానున్న అభివృద్ధి పనులు

**వేములవాడ, ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా పేరు గాంచిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి 20 కోట్ల నిధులు విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను బుధవారం ఆదేశించారు. వేములవాడ ఎమ్మెల్యేగా గెలిచిన ఆది శ్రీను రెండు నెలలు గడవక ముందే రాజన్న ఆలయ అభివృద్ధిపై ముఖ్యమంత్రి స్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి సంబంధించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌పై విటిడిఎ వైస్ చైర్మన్ అనురాగ్ జయంతి ముఖ్యమంత్రికి వివరించారు.

2 లో..

16 లో..

## బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

- కాంగ్రెస్ పార్టీలోకి దారి మళ్లింది.. 13 మంది కౌన్సిలర్ల రాజీనామా - కాంగ్రెస్‌లో చేరిక



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి నెల రోజుల క్రితమే.. అధికారం చేజారిపోయింది.

### గంజాయి, మత్తు పదార్థాలు విక్రయిస్తే

## కఠిన చర్యలు తప్పవు

- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- జిల్లా వ్యాప్తంగా ఉన్న పాన్ షాప్, కిరాణా షాప్‌లలో పోలీసులు ఆకస్మిక తనిఖీలు



2లో...

**సిరిసిల్ల బ్యూరో, జనవరి 31, ప్రభాతవార్త:** జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తోందని ప్రభుత్వం నిషేదించిన గంజాయి, ఇతర మత్తు పదార్థాల కోసం జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు.

# రాజన్న ఆలయ అభివృద్ధికి రూ. 20 కోట్ల నిధులు విడుదల





మొదటి పేజి తురువాయి..

ముఖ్యమంత్రి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిఎస్ శాంతికుమారి, విటిడిఎ, హెచ్ఎండిఎ అధికారులు, ఆలయ ఈవో, ఇతర అధికారులతో బుధవారం రాజన్న ఆలయ అభివృద్ధిపై దాదాపు రెండు గంటలకు పైగా ముఖ్యమంత్రి సమీక్షించారు. ముఖ్యమంత్రిని ఒప్పించి, రాజన్న ఆలయ అభివృద్ధికి 20 కోట్ల నిధులు విడుదలకు కృషి చేసిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు వేములవాడ నియోజక వర్గ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతూ, హర్సం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అధికారులను ఆలయ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. హెచ్ఎండిఎ సాఫ్ట్ లోన్ నిధుల ద్వారా జరుగుతున్న బద్ది పోచమ్మ ఆలయ అభివృద్ధి, శివార్చన మండప నిర్మాణం, గుడి చెరువు సుందరీకరణ, నటరాజ విగ్రహ ఏర్పాటు, పార్కు నిర్మాణ పనులు వేగం పెంచాలని అన్నారు. బద్ది పోచమ్మ ఆలయ అభివృద్ధితోపాటు పార్కింగ్ స్థలాల్లో టూరిజం శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పనుల్లో వేగం పెంచి సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.

**రోడ్డు విస్తరణకు ప్రత్యేక ప్రణాళిక...** వేములవాడ పట్టణ ప్రజలకు, రాజన్నను దర్శించుకునే భక్తులకు ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు మూల భాగం బ్రిడ్జితోపాటు బ్రిడ్జి నుంచి 800 మీటర్ల వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రోడ్డు విస్తరణతోపాటు మూలవాగుపై బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన 35 కోట్ల నిధులను త్వరలోనే విడుదల చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**గుడి చెరువుపై ప్రక్షాళన...** వేములవాడ గుడి చెరువులోకి పట్టణంలోని మురుగు కాలువల ద్వారా మురికి నీరు చేరకుండా తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. నూతన కాలువ నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొత్తగా చేపట్టే మురుగు కాలువ నిర్మాణానికి ఎస్డీఎఫ్ నిధులు విడుదల చేయాలని, మురుగు నీటిని ట్రీట్మెంట్ ప్లాంట్ ద్వారా శుద్ధి చేయాలని అన్నారు. ప్రస్తుతం గుడి చెరువు విస్తీర్ణం, పార్కింగ్ స్థల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మురుగు కాలువ నిర్మాణానికి నిధులు కావాలని ఎమ్మెల్యే అడగగానే ఎస్‌టిఎఫ్ నిధులు మంజూరు చేయడం, అదేవిధంగా విటిడిఎ సమావేశం నిర్వహించి ఆలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి వెంటనే నిధులు విడుదల చేయడంపై ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.





## ఘనంగా
# చైతన్య వార్షికోత్సవ వేడుకలు

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లాలోని ప్రముఖ విద్యాసంస్థ అయినా శ్రీ చైతన్య హై స్కూలు జాబితాపూర్‌లో వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు పాల్గొని పలు నృత్యాలు చేసారు. కరెస్పాడెంట్ గంగారెడ్డి, డైరెక్టర్ గోవర్ధన్, ప్రిన్సిపాల్ పూర్ణచందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి, మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

మొదటి పేజి తురువాయి..

జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలించాలనే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని మత్తు పదార్థాలతో కలిగే అనర్థాల గురించి అవగాహక కార్యక్రమాలను కూడ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇటీవల కాలంలో గంజాయి చాకిలెట్లకు సంబందించిన కేసులు చాల ప్రదేశాల్లో నమోదు కావడం జరుగుతుందన్నారు. మన జిల్లాలో కూడ గతంలో సిరిసిల్ల పట్టణ పరిదిలో గంజా చాకిలెట్లకు సంబందించిన కేసులు నమోదు కావడం జరిగిందన్నారు. దీంతో జిల్లా పరిధిలో ఉన్న పాన్‌షాపలలో, కిరాణా దుకాణాలలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించామని ఎస్పీ తెలిపారు. జిల్లాలో గంజాయి, ఇతర పదార్థాలు కలిగి ఉన్న ఇతరులకు విక్రయించిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లోని, పట్టణాల్లో ఎవరైనా





వ్యక్తుల వద్ద, పాన్‌షాప్‌లు, కిరాణా దుకాణాల్లో, ఇతర ప్రాంతాల్లో ప్రభుత్వం నిషేదించిన గంజాయి, మత్తు పదార్థాలు కలిగి ఉన్నా...విక్రయించినట్లు సమాచారం ఉంటే ప్రజలు వెంటనే మెసేజ్ యువర్ ఎస్పీ 6303922572 నంబర్ లేదా డయల్ 100, దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచి పారితోషికం ఇస్తామని ఎస్పీ అఖిల్ మహజన్ వివరించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల డిఎస్పీ ఉదయ్ రెడ్డి, పట్టణ సిఐ రఘుపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి రాజన్న ప్రసాదం

వేములవాడ, ప్రభాతవార్త



మొదటి పేజి తురువాయి..

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఓం నిమశ్శివాయ కండువా కప్పి, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి లడ్డూ ప్రసాదాన్ని బుధవారం వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అందజేశారు. అనంతరం రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో చర్చించారు. తదనంతరం సిఎస్ శాంతి కుమారి, విటిడిఎ, హెచ్ఎండిఎ అధికారులతో ఆలయ ఈవో ఇతర ఉన్నతాధికారులతో రాజన్న ఆలయ అభివృద్ధిపై దాదాపు రెండు గంటల పాటు చర్చించారు. ఆలయ అభివృద్ధి నమూనా చిత్రాలకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ముఖ్యమంత్రికి వివరించారు.

# జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

జిల్లా ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్



**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త :** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని నెల రోజులు ఫిబ్రవరి 1 వ తేది నుండి చివరి వరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ అమలులో ఉటుందని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్ తెలిపారు. పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ధర్నాలు, నిరసనలు, ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. శాంతి భద్రతల కోసం నిరంతంరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలన్నారు.

# మాస్టర్ ప్లాన్
# జగిత్యాల పట్టణానికి పరిమితం చేస్తాం
## గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తాం
## ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త :** జగిత్యాల మండలం నర్సింగపూర్ గ్రామంలో వీరబ్రహ్మేందర స్వామి ఆలయ షెడ్డు నిర్మాణం, కమ్యూనిటీ భవనాన్ని జడ్పీ చైర్మన్ దావ వసంత, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ తో కలిసి ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు మాస్టర్ ప్లానును తాత్కాలికంగా ఉప సంహరించుకున్నారని, జగిత్యాల పరిసర గ్రామాలకు సంబంధం లేకుండా మాస్టర్ ప్లాన్ కేవలం జగిత్యాల పట్టణానికి పరిమితం చేస్తూ ప్రభుత్వ పరంగా ఉత్తర్యులు జారీ చేసేలా బాధ్యత తీసుకుంటానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేణురావు, సురేంధర్, నరేశ్, మహిపాల్, రాధకిషన్, వంశీ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా ఎమ్మెల్యే చింతకుంట

ఎలిగేడు,ప్రభాతవార్త :

గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా తన వంతు కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. బుధవారం ఎలిగేడు మండల కేంద్రంలో 20 లక్షల ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులు 5 లక్షల గ్రామపంచాయతీ నిధులతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల కేంద్రంలో రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహకరిస్తానన్నారు. ఎలిగేడు బస్టాండ్ నుండి పెట్రోల్ బంక్ వరకు డబల్ రోడ్డు వేసేందుకు పార్లమెంట్ ఎన్నికల అనంతరం శంకుస్థాపన చేస్తానని హామీ ఇచ్చారు. రాములపల్లి నుండి అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ స్వర్ణ,జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణకు



చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచి బూర్ల సింధుజ, ఉపసర్పంచి కోరుకంటి వెంకటేశ్వరరావు, సర్పంచులు అర్సనపల్లి వెంకటేశ్వరరావు, గొల్లె కావేరి,ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, తహసీల్దార్ స్వర్ణ,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకుడు దుగ్యాల సంతోస్‌రావు, పుల్లారావు, అమ్ముల రమేష్, బూర్ల వెంకట, సత్యం, రంగు శ్రీనివాస్, తిరుమల్‌రెడ్డి, పరశురాములుగౌడ్‌లతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## ఘనంగా సర్పంచులకు వీడ్కోలు సమావేశం

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం రోజున ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి ఆధ్వర్యంలో సర్పంచులకు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సర్పంచ్ నర్సింగ్ యాదవ్ మాట్లాడుతూ దేశానికి రాష్ట్రపతి ఉన్నట్లు గ్రామాలకు సర్పంచ్లు ప్రథమ పౌరులుగా తమ సేవలను అందించినందుకు వివిధ గ్రామాల సర్పంచులు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే వీధి దీపాలు,విద్యుత్తు,సీసీ రోడ్ల నిర్మాణంం లాంటి అభివృద్ధి పనులను ఎన్నో చేపట్టామని ముదు ముందుగా మరెన్నో పదవులు ఆశించాలని సర్పంచ్లకు,ఎంపీటీసీలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి రాంగోపాల్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ రంగారెడ్డి,ఎంపీడీవో వేణుగోపాలరావు, తహసీల్దార్ బషీరుద్దీన్, వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ కోదండరాంపై వివక్ష తగదు

రామడుగు ప్రభాతవార్త:



ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో క్రియశీలక పాత్ర పోషించిన ప్రొఫెసర కోదండ రామ్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవిస్తే బిఆర్ఎస్ నాయకులు కోర్టులో కేసు వేసి అవమానించడం సమాంజసం కాదని ఎస్సీ 57 ఉప కులాల హక్కుల పోరాట సమితి జిల్లా అద్యక్షులు ఔషదం రవీందర్, జిల్లా ఉపాధ్యాక్షులు తల్వార్ పరమేశ్వర్ నాయకులు మాంగ్ రాయల లక్ష్మినర్సయ్య, బాణాల రాజారం తీవ్రంగా ఖండించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జీవిస్తున్న డక్కలి, చిందు, మాంగ్, గోసంగి మాస్టిన్, బేడ బుడగ జంగం, మేదరి, పంబాల దొమ్మర, నేతకాని, మాదాసి కురువ, మోచి, మాల సంగం, తదితర 57 అనగారిన ఉపకులాల హక్కులకై గత 18 సంవత్సరాల నుండి రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు, ఉద్యమాలు చేస్తే ప్రొఫేసర్ కోదండరాం సంపూర్ణ మద్దతు ప్రకటించారని గుర్తు చేశారు. తమ సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తు, ఎస్సీ, ఎస్టీ,బీసి మైనార్టీ వర్గాల పీడిత తాడిత ప్రజానీకం కోసం తెలంగాణ జన సమితి పార్టీని స్థాపించి ప్రొఫేసర్ కోదండరాం పోరాటం చేశారని అన్నారు. గత బిఆర్ఎస్ 10 సంవత్సరాల ప్రభుత్వ పాలనలో సామాన్య ప్రజలకు ఏమాత్రం న్యాయం జరగలేదని ఇప్పటికైనా ప్రొఫేసర్ కోదండరాంపై వివహ మాని సంపూర్ణ మద్దతు ప్రకటించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## రైతుబీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని 1వ వార్డు పరిధిలో మృతిచెందిన రైతు కుటుంబానికి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం రైతుబీమా ప్రొసిడింగ్‌ను అందజేశారు. ఈ మేరకు పట్టణానికి చెందిన ఇరుగురాల్ల లక్ష్మయ్య మృతిచెందగా ఆయన భార్య ఎల్లమ్మకు ఈ ప్రొసిడింగ్‌ను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, 1వ వార్డు కౌన్సిలర్ కొట్టె అశోక్, కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, రుక్మాపూర్ మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న, భూపాలపట్నం మాజీ సర్పంచ్ మునిగాల సుదీష్ణ సుధాకర్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ నాయకులు కళ్యాణపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు సులబ్, షాపింగ్ కాంప్లెక్సు ప్రారంభం

రామడుగు ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని పాత గ్రామ పంచాయితి కార్యాలయ స్థలంలో సుమారు 18 లక్షల రూపాయలతో నిర్మించిన సులబ్, షాపింగ్ కాంప్లెక్స్, బస్టాండ్ షెల్టర్‌ను గురువారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించనున్నట్లు స్థానిక సర్పంచ్ పంజాల ప్రమీల జగన్‌మోహన్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు తన ఐదు సంవత్సరాల పదవీ కాలంలో వివిధ అభివృద్ధి పనులకు సహకరించిన మండల అధికారులకు జిల్లా అధికారులకు ప్రజా ప్రతినిధులకు పాలక వర్గ సభ్యులకు సిబ్బందికి కార్యదర్శులకు గ్రామస్తులకు కుల సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పల్లె ప్రజలకు అందుబాటులో వైద్య ఆరోగ్య సేవలు

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

మల్యాల, ప్రభాత వార్త:



పేద ప్రజల ముగింట వైద్య సదు పాయాలు కల్పించేం దుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, త్వరలో ప్రతి ఒక్కరికి హెల్త్ కార్డులను అందించి ఆరోగ్య తెలంగాణ గా తీర్చిదిద్దుతామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. బుధవారం మల్యాల మండలం ముత్యంపేటలో పల్లె దవాఖానా నూతన భవనాన్ని ప్రారంభించారు. పేద ప్రజల సంక్షేమం, వైద్య సేవల కోసం ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. ఇదిలా ఉండగా లంబాడిపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల భవనం, మల్యాల మండల కేంద్రంలో పద్మశాలి ముద్దుబిడ్డ తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం నూకపల్లిలోని అంబేద్కర్ విగ్రహాన్ని కూడా ఆయన ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో వెంకటేశం, తహశీల్దార్ మునీందర్, వైద్యాధికారి మౌనిక, పంచాయతీ ఈవో రవీందర్, ఎంపిపి విమల, సర్పంచులు సుదర్శన్, తిరుపతి రెడ్డి, తిరుపతి, సరోజ, పద్మశాలి సంఘం అధ్యక్షులు గోవర్ధన్, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ దాత వడ్డేపల్లి శశాంక్, సింగిల్ విండో ఛైర్మన్ రామ్ లింగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఆదిరెడ్డి, ఆనంద రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ముత్యపు శంకర్, సతీష్ రెడ్డి, తిరుపతి, మిలిటరీ శ్రీను పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల విద్యుత్ 33/11 కేవి ఉప కేంద్రంలో మరమ్మత్తు పనులు నిర్వహిస్తున్నందున ఫిబ్రవరి 1 గురువారం రోజున ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని మల్యాల ఇంజనీర్ బాలలింగం ఒక ప్రకటనలో తెలిపారు. దీని వలన మల్యాల సబ్ స్టేషన్ పరిధిలో గల మల్యాల, ముత్యంపేట, రాజారాం, నూకపల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతున్నందున వినియోగదారులు సహకరించాలని కోరారు.

## గౌతమ బుద్దుని విగ్రహా అవిష్కరించిన ఎమ్మెల్యే

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని నాగులపేట గ్రామంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ గౌతమ బుద్దుని విగ్రహాని అవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధ్యాత్మిక గురువులో ఒకరని బౌద్దులందరిచే మహా బుద్దుడిగా కీర్తింపబడాన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కెతిరెడ్డి భాస్కరెడ్డి,పీఏసీఎస్ చైర్మెన్ సింగిరెడ్డి నర్సారెడ్డి, మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, అయాగ్రామల సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెండింగు ఉన్న బిల్లులు సకాలంలో చెల్లించాలి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

సర్పంచుల రావలసిన బిల్లులు వెంటనే విడుదల చేయాలని కోరుట్ల మండల సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి కల్లూర్ సర్పంచ్ వనతడుపుల అంజయ్య ఓ ప్రకటనలో అన్నారు.మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచుల వడ్డిలకు తెచ్చినది తెలిసిందేనని గత కొద్ది రోజులుగా పెండింగు ఉన్న బిల్లులు సకాలంలో చెల్లించాలని ప్రభుత్వని కోరుతున్నామన్నారు. సర్పంచుల పదవీ కాలం నేటి నుంచి ముగిస్తుందని. గ్రామాలలో అన్ని విధల సేవలు అందించమన్నారు.

## మాటు కాల్వను మత్తడి గండి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని కల్లూర్ గ్రామంలో పురాతనమైన మాటు కాల్వను మత్తడిని గుర్తు తెలియని దుండుగులు గండికొట్టిరని సర్పంచ్ అంజయ్య గ్రామస్తులు పోలిసు స్టేషన్‌లో ఫీర్యాదు చేశారు. నెల వ్యవధిలోనే రెండు సార్లు గండికొట్టి కోట్టడంతో పోలాలు ఎండిపోతాయని రైతులు అందోళన వ్యక్తం చేశారని.దుండుగులను పట్టుకొని కఠనమైన చర్యలు తీసుకోవాలని ఫీర్యాదు చేశారు. సర్పంచ్ వనతడుపుల అంజయ్య, రైతులు దేవయ్య,రాజరెడ్డి,నిజామోద్దిన్,గంగారాం, రైతులు పాల్గొన్నారు.

# జాతీయ రంగోత్సవ్ పోటీల్లో ప్రతిభ చాటిన బాలికల పాఠశాల విద్యార్థులు

**- 10 బంగారు, 9 రజిత పథకాలు సాధించిన విద్యార్థులు**



**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి రంగోత్సవ్ చిత్రలేఖనం పోటీల్లో పాల్గొని అత్యంత ప్రతిభను చాటి ట్రోఫిని సాదించడంతోపాటు 10 బంగారు పథకాలు, 9 రజిత పథకాలు సాదించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగం శ్రీనివాస్ తెలిపారు. ఈ పోటీలలో పాఠశాల విద్యార్థులు 97 మంది పాల్గొని జాతీయ స్థాయిలో ప్రతిభ చాటారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డ్రాయింగ్ మాస్టర్ చేపూరి గోపి, విద్యార్థులనుప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారు. అనంతరం విద్యార్థులకు ప్రశంస పత్రాలను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్రలేఖనం ఆవశ్యకతను ఉపయోగాన్ని విద్యార్థులకు వివరించారు. చిత్రలేఖనంలో రాణించి ఉత్తమ పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. డ్రాయింగ్ మాస్టర్ చేపూరి గోపి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 20 మంది విద్యార్థులు అంతర్జాతీయ స్థాయికి కూడా ఎంపికయ్యారని తెలిపారు. చిత్రలేఖనంతో విద్యార్థుల చేతివ్రాత అభివృద్ధి చెందుతుందని, చేతివ్రాత బాగుంటే మంచి మార్కులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. మండల జిల్లా రాష్ట్రస్థాయి పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు పాల్గొని పథకాలు సాధించడం అనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మహేష్, ఎం. శ్రీనివాస్, బి. పల్లవి, యామ తిరుపతి, పి. శ్రీదర్, ముకుందరెడ్డి, క్రాంతి, సూర్యప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య తలెత్తకుండ చర్యలు

**- ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి**

**- మున్సిపల్ సమావేశంలో చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి**





**సిరిసిల్ల బ్యూరో, జనవరి 31, ప్రభాతవార్త:** వచ్చే వేసవి కాలంలో మున్సిపల్ పరిధిలో తాగునీటి సమస్యలు రాకుండ పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ సమావేశం తీర్మాణించినట్లు చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి తెలిపారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తవుటు కనుకయ్యకు సమావేశం ఘనంగా నివాళులు అర్పించింది. సిరిసిల్ల మున్సిపల్ సాదారణ సమావేశం చైర్‌పర్సన్ జిందం కళా అద్యక్షతన జరిగింది. సమావేశం అనంతరం ఆమె మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి సంబందించి రూపొందించిన 16 అంశాలను సమావేశంలో ఆమోదించడం జరిగిందన్నారు. పారిశుద్య నిర్వహణలో బాగంగా మున్సిపల్‌కు సంబందించిన డంపిగ్ యార్డ్‌లో పవర్ బోర్ ఏర్పాటు, అవసరమైన చోట ప్రహరీ గోడ నిర్మించాలని ఆమోదించడం జరిగిందన్నారు. రాబోయే వేసవి కాలంలో పట్టణ ప్రజలకు తాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పట్టణ శివారులోని ప్రాంతాలలు అభివృద్ధి చెందుతున్న క్రమంలో ఆయా ప్రాంతాలలో మంచినీటి సరఫరా కోసం అవసరమగు పైపులైన్ ఏర్పాటు చేయడం కోసం 25 లక్షల రూపాయల నిధులన కేటాయిస్తు తీర్మాణం చేశామని తెలిపారు. అలాగే పాలకవర్గం ఏర్పాటు అయి నాలుగు సంవత్సరాలు పూర్తయ్యాయని ఇక ఉన్న ఏడాది కాలంలో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ రాష్ట్రంలో ఆదర్శవంతమైన మున్సిపల్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని చైర్‌పర్సన్ తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# దొడ్డిదారిలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

**సర్పంచ్‌ల సేవలకు సలాం**

**మండల సర్పంచ్‌లకు ఘనంగా వీడ్కోలు సమావేశం**

**మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్**



**మానకొండూర్, ప్రభాతవార్త :** ఓట్లేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా గెలుపొందిన సర్పంచ్‌లు బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పల్లెలను ఎంతో అభివృద్ధి చేశారని, ప్రజలకు సర్పంచ్‌లు అందించిన సేవలకు సలాం అంటూ కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. బుధవారం సదాశివపల్లిలోని మీనాక్షి ఫంక్షన్‌హాల్‌లో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు, జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో మానకొండూర్ మండల సర్పంచ్‌ల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు, బోయినపల్లి వినోద్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాజీ ఎంపీ వినోద్‌కుమార్ మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం ప్రవేశపెట్టిన పియూఆర్ఏ(ప్రొవైడింగ్ అర్బన్ అమెనిటీస్ ఇన్ రూరల్ ఏరియాస్) పథకాన్ని దేశంలోనే మొట్టమొదటిసారిగా పదేళ్ల పాలన కాలంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పూర్తిస్థాయిలో అమలు చేశారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. 2014లో తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం కేసీఆర్ పదేళ్ల కాలంలో గ్రామాలను అభివృద్ధిలో అగ్రగామీగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. పదవులు శాశ్వతం కావని, పల్లెలు అభివృద్ధి లక్ష్యమన్నారు. ప్రతి గ్రామంలో నర్సరీ ఏర్పాటుచేసి ప్రతి ఏడాది కోట్లాది మొక్కలు నాటడం జరిగిందని, ప్రతి గ్రామంలో డంపింగ్ యార్డ్, స్మశారవాటికలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. గ్రామంలో అన్ని రకాల అభివృద్ధి చేసుకున్నాం కాబట్టే కొంతవరకు సర్పంచ్‌లకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. గ్రామాల సర్పంచ్‌ల పెండింగ్ బిల్లుల గురించి రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి బిల్లులు మంజూరయ్యాల తన వంతు కృషిచేస్తానని సర్పంచ్‌లకు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలకు అబద్ధాలు చెప్పి దొడ్డిదారిలో అధికారంలోకి వచ్చిందని, చేసి నిజాన్ని నమ్మకుండా ప్రజలను తప్పుదోవ పట్టించిందని ఆరోపించారు. పదేళ్లకాలంలో కేసీఆర్ సర్కారు 1.61లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన ఉద్యోగులకు సీఎం రేవంత్‌రెడ్డి జీతాలు వేశారో లేదో నిజం చెప్పాలన్నారు. డిసెంబర్ 24వరకు 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు నింపుతామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని, ఏశాఖలో ఎన్ని ఖాళీలు ఉన్నాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి చివరి వరకు ప్రభుత్వం జీవో విడుదల చేయాలని కోరారు. గత ప్రభత్వ హయాంలో 7వేల మంది స్టాఫ్ నర్సుల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి, పరీక్ష నిర్వహిస్తే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారని దుయ్యబట్టారు. అనంతరం మండల సర్పంచ్‌లకు జీవి రామకృష్ణారావు, వినోద్‌కుమార్ ఘనంగా సన్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా మహిళా పెన్షనర్ల సర్వసభ్య సమావేశం




**కరీంనగర్, ప్రభాతవార్త:** బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నిర్మల్ జిల్లా సంఘ భవనంలో మహిళా పెన్షనర్ల సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. సభాధ్యక్షులుగా ఎం.సి.లింగన్న, జిల్లా అధ్యక్షుడు స్వాగతోపన్యాసంతో సభ ప్రారంభమైంది. గౌరవ అతిధిగా జిల్లా కోశాధిఆరి డాక్టర్ పి.ప్రభాకర్ రావు హాజరుకాగా సభలో సంఘ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చందూలాల్ శ్రీవాత్సవ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.హన్మంత్ రెడ్డి, జిల్లా కోశాధికారి లోలం గంగన్న, యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు, కోశాధికారి పోలిశెట్టి విలాస్, పూదరి జనార్ధన్, కె.రమేష్, సంఘ జిల్లా కార్యవర్గ సభ్యులు, యూనిట్ కార్యవర్గ సభ్యులు హాజరుకాగా పెన్షనర్లు ఎందుర్కొంటున్న అనేక సమస్యలను జిల్లా అధ్యక్షులు ఎం.లింగన్న జిల్లా కోశాధికారి దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కార మార్గాలను అధికారి తెలియజేశారు. పెన్షనర్లకు అధికారులు అందిస్తున్న సేవలకు కృతజ్ఞతలు తెలియజేసి, లోలం గంగన్న వారి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసిన అనంతరం అందరూ కలిసి సామూహికంగా భోజనాలతో కార్యక్రమం ముగిసింది.

# జిఎంను కలిసిన సిఎంఓఎఐ ప్రతినిధులు



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** 28న జరిగిన సిఎంఓఎఐ ఎన్నికలలో ఏరియాలో ఎన్నికైన సిఎంఓఎఐ ప్రతినిధులు సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి, పూలబొకే అందజేసి, పరిచయం చేసుకున్నారు., సిఎంఓఎఐ ఏరియా ప్రెసిడెంట్ సుంకర మధుసూదన్, వైస్ ప్రెసిడెంట్ 1 పాల నరేష్, వైస్ ప్రెసిడెంట్ 2 ఎం.జనార్ధన్, ఏరియా సెక్రటరీ ఎర్రం వెంకట రాంరెడ్డి, ఏరియా జాయింట్ సెక్రటరీ 1 దుబ్బాసి సుగుణాకర్, ఏరియా జాయింట్ సెక్రటరీ 2 జంగిలి సుగుణాకర్, ఏరియా ట్రెజరర్ జి.నితిన్ కుమార్, ఏరియా జాయింట్ సెక్రటరీ టి.సంజీవ్ కుమార్, సింగరేణి బ్రాంచి జనరల్ సెక్రటరీ పెద్ది నర్సింహులు ఉన్నారు.

# మధ్యాహ్న భోజన పథక పరిశీలన

**జూలపల్లి,ప్రభాతవార్త :** జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో బుధవారం రోజున మధ్యాహ్నం భోజన పథకం పర్యవేక్షణలో భాగముగా జిల్లా బీసీ డెవలప్మెంట్ అధికారి,మండల ప్రత్యేక అధికారి జే.రంగారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించడం జరిగింది. అనంతరం పిల్లలతో కలిసి భోజనం చేసి భోజన నాణ్యతను పరిశీలించడం జరిగింది. తదుపరి భోజన నిర్వాహకులతో, ఉపాధ్యాయులతో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ గురించి,మెనూ నిర్వహణ గురించి చర్చించి పలు సూచనలు,సలహాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాలరావు,ఎపీవో సదానందం, పంచాయతీ కార్యదర్శి అంజలి ధరరావు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త

# అల్ఫోర్స్ విద్యార్థికి జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకు



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థికి సిబిఎస్ఈ వారు ప్రతిష్టాత్మకంగా నిర్వహించినటువంటి ఆర్యభట్ట గణిత్ చాలెంజ్‌లో జాతీయస్థాయిలో అత్యుత్తమైన ర్యాంకు సాధించడం వలన బుధవారం ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిధిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణితం ద్వారా రోజువారి కార్యకలాపాలను సునాయసంగా చేపట్టవచ్చని, పలు సమస్యలను సులభంగా ఎదురుకోవడమే కాకుండా తగిన పరిష్కారాలను త్వరితగతిన తెలుసుకోవచ్చునని అభిప్రాయపడుతూ ప్రతిజక్కరు గణితంలోని విషయాలను వివరణాత్మకంగా తెలుసుకోవడమే కాకుండా వాటిని సాధన చేసి పట్టుసాధించాలని వారు చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో సిబిఎస్ఈ వారు నిర్వహించిన ఆర్యభట్ట గణిత్ చాలెంజ్‌లో పాఠశాలకు చెందినటువంటి వి.శ్రేయాష్ రెడ్డి 10వ తరగతి అత్యుత్తమ ప్రతిభతో మన విజయం సాధించడమే కాకుండా జాతీయస్థాయిలో మొదటి 100 మందిలో ర్యాంకును పొందడంతో హర్షం వ్యక్తం చేసారు. విజేతకు పుష్పాగుచ్ఛాన్ని, అర్హత పత్రాన్ని అందజేసి అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని ప్రశంసనీయ విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థునులదే

# మేథ 2024 ఛాంపియన్ షిప్



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** సోమవారం కరీంనగర్‌లోని ట్రినిటీ కాలేజ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ వారు నిర్వహించిన నేషనల్ లెవల్ మేనేజ్‌మెంట్ మీట్ మేథ 2024లో ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కరీంనగర్ అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పిజి కళాశాల విద్యార్థినులు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. జనవరి 25 నుండి జనవరి 29 వరకు ఆన్‌లైన్‌లో, జనవరి 30న వివిధ అంశాలలో జరిగిన తుది పోటీలలో అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు పికాసో, ఆవిష్కార్, ప్రయోజ్య, బిజినెస్ క్విజ్ తదితర 14 అంశాలలో ప్రతిభ కనబరచారని, దీనితో పాటు ఓవరాల్ ఛాంపియన్‌షిప్ గెలుచుకొన్నారని తెలిపారు. చదువుతో పాటుగా వివిధ అంశాలలో శిక్షణ, నైపుణ్యాలను మెరుగు దిద్దేలా తమ బోధన ఉంటుందని, మేనేజ్‌మెంట్ ఫెస్ట్‌ల వలన విద్యార్థులలో నిర్వహణ సామర్థ్యాలు, నాయకత్వ లక్షణాలులలో పాటు సమన్వయం పెరుగుదలకు దోహదపడుతాయని తెలిపారు. కళాశాల విద్యార్థినులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ గోళి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.విజయలక్ష్మి, జి.చంద్రశేఖర్ రెడ్డి, మేనేజ్‌మెంట్ విభాగం అధ్యాపకులు జి.శ్రీనివాస్, యు.స్వప్న, ఇ.సుష్మ, కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

# రజనీ ఫెర్టిలిటీలో సంతానలేని సమస్యకు చికిత్స

- ఉచిత ఐవిఎఫ్ క్యాంప్ ప్రారంభం - డాక్టర్ బంగారి రజనీ ప్రియదర్శిని



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** రజనీ ఫెర్టిలిటీ సెంటర్, శ్రీ లక్ష్మీ మహేశ్వర చారిటబుల్ ట్రస్ట్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత ఫెర్టిలిటీ వైద్య శిబిరాన్ని కరీంనగర్ రజనీ సంతాన సాఫల్య కేంద్రంలో బుధవారం ప్రారంభించడం జరిగిందని, సీనియర్ గైనాలజిస్టు డాక్టర్ బంగారి రజనీ ప్రియదర్శిని తెలిపారు. రెనీ హాస్పిటల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి డాక్టర్ బంగారి రజనీ ప్రియదర్శిని తెలిపారు. రెనీ హాస్పిటల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి డాక్టర్ బంగారి రజనీ ప్రియదర్శిని మాట్లాడారు. భారత దేశవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలతో పాటు నేడు సంతానలేమి లేదా వంధ్యత్వ సమస్య జంటలకు వేధిస్తుందన్నారు. ప్రస్తుతం దేశంలోని 14 శాతం జంటలు సంతానలేమి సమస్యతో బాధపడుతున్నారని, ఆధునిక జీవనశైలితో రానున్న రోజుల్లో ఈ సమస్య మరింత జటిలం అయ్యే ప్రమాదం ఉందన్నారు. లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసిన 10 మందికి ఉచిత ఐవిఎఫ్ చికిత్సలు చేస్తామని, శిబిరంలో పాల్గొన్న ఇతర జంటలకు తక్కువ ఖర్చుతో ఐవిఎఫ్ ప్రక్రియను చేస్తామని తెలియజేశారు. సంతానలేమి సమస్యతో బాధపడుతున్న జంటలు ఫిబ్రవరి 1 నుంచి మార్చి 8 వరకు రెనీ హాస్పిటల్‌లో సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. అనంతరం రెనీ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ బంగారి స్వామి మాట్లాడుతూ.. వారి అమ్మ నాన్నల పేరున 10 మందికి ఉచిత కీళ్ల మార్పిడి ప్రతి సంవత్సరం ఆపరేషన్లు చేస్తున్నామని చెప్పారు. అదేవిధంగా ఉచిత ఐవిఎఫ్ చికిత్సను 10 మంది నిరుపేదలకు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు మాట్లాడుతూ.. డాక్టర్ బంగారు రజనీ స్వామి జంట ఆదర్శంగా నిలుస్తూ ప్రతి ఏటా 20 మంది పేదలకు ఉచితంగా చికిత్సలు/ఆపరేషన్లు అందించడం హర్షదాయకమని తెలిపారు. శరీరతత్వం, జీవనశైలి, పెళ్లి వయస్సు లాంటి అనేక కారణాలతో సంతానలేమి క్రమంగా పెరగడం గమనిస్తున్నామన్నారు. ఈ సంతానలేమి సంక్షోభంతో సమాజం ప్రతికూల ప్రభావాలను చూడనుందని వైద్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఎన్.రావు, డాక్టర్ రామ్ కిరణ్, టీఎస్ఎంసీ సభ్యులు డాక్టర్ బండారి రాజ్ కుమార్, డాక్టర్ అలీం, డాక్టర్ శేష శైలజ, డాక్టర్ కొల్లూరి రాధ, డాక్టర్ విజయలక్ష్మి, సీనియర్ న్యాయవాది అంబళ్ల మాధవి, ఎస్ఆర్ఆర్ కళాశాల విశ్రాంత ప్రధానాచార్యుడు డాక్టర్ కెప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డి, శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ సరసిజ, రెని పరిపాలనాధికారి అరవింద్ రావు, రెనీ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం

- ముఖ్యఅతిథిగా హాజరుకానున్న మాజీ మంత్రి హరీష్ రావు
- కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్

**కరీంనగర్, ప్రభాతవార్త :** భారతరాష్ట్ర సమితి పార్టీ బలోపేతమే లక్ష్యంగా పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్త నుండి రాష్ట్రస్థాయి నాయకుల వరకు ప్రజాప్రతినిధులు మధ్య అనుభందాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈనెల 5వ తేదీన కరీంనగర్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్‌లోని స్థానిక కొండ సత్యలక్ష్మి గార్డెన్‌లో ఈనెల 5న నిర్వహించే ఈ సమావేశాన్ని మాజీ మంత్రివర్యులే, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్‌రావు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు గంగుల తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నివాసంలో నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ సునీల్ రావు, కరీంనగర్ బీఆర్ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్, కరీంనగర్ రూరల్ ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డివేణి మధు, మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, జెడ్పి కోఆప్షన్ సభ్యులు సాబీర్ పాష, జెడ్పి మాజీ కో ఆప్షన్ సభ్యుడు జమీలుద్దీన్, కొత్తపల్లి బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు కాసరపు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన సర్పంచ్‌ల ఐదేళ్ల పదవీ కాలం

- మరో రెండు రోజుల్లో స్పెషల్ ఆఫీసర్ల పరిపాలన



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండలంలోని పదిహేడు గ్రామాల సర్పంచ్‌లు తమ ఐదేళ్ల పదవీ కాలం జనవరి 31వ తేదీ బుధవారంతో ముగిసినట్లు ప్రభాతవార్తతో వారు తెలిపారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ తమ పరిపాలన కాలం ముగిసిన తర్వాత కూడా ప్రజా సేవ చేయటానికి మరో కొన్ని నెలలు ప్రభుత్వం అవకాశం ఇస్తే, పొడిగిస్తే బాగుండేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్పెషల్ ఆఫీసర్లను ఇచ్చే బదులుగా తమనే కొనసాగిస్తే పరిపాలన పరమైన ఇబ్బందులు తలెత్తకుండా పరిపాలన అందించే వాళ్ళమని అంటున్నారు. ఎంపిటీసీలకు మాత్రం మరో నాలుగు నెలల పాటు పదవీ కాలం ఉన్నట్లు సమాచారం. సర్పంచ్‌లతో బాటు ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, కోఆప్షన్ మెంబర్ల పదవీ కాలం కూడా ముగిసింది. ఇక మరో రెండు రోజుల్లో ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్ల పరిపాలన మొదలు కాబోతుంది. పదిహేడు గ్రామాల సర్పంచ్‌ల పదవీ కాల పీరియడ్‌లో మహమ్మారి కరోనా, కోవిడ్‌ను కట్టడి చేయడంలో సర్పంచ్‌ల పాత్ర కీలకం అని మండల ప్రజలు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. పలు సోషల్ మీడియాల్లో సర్పంచ్‌లు తమ పదవీ కాల పీరియడ్‌లో సహకరించిన గ్రామస్థులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతూ మేసేజ్‌లు, వీడియోలు పంపుతున్నారు.

## కరీంనగర్‌లో 9వ రాష్ట్ర ఆర్థోపెడిక్ వైద్యుల సదస్సు

- డాక్టర్ బంగారి స్వామి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆర్థోపెడిక్ వైద్యుల 9వ రాష్ట్ర సదస్సు టీఓఎస్ఏసీఓఎన్ 2024ను మొదటి సారిగా కరీంనగర్‌లోని కరీంనగర్ ఆర్థోపెడిక్ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1 నుంచి ఫిబ్రవరి 4 వరకు బొమ్మకల్ వి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు టీఓఎస్ఏసీఓన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, కరీంనగర్ ఆర్థోపెడిక్ సర్జన్ అసోసియేషన్ అధ్యక్షుడు, రెనీ హాస్పిటల్ డాక్టర్ బంగారి స్వామి వెల్లడించారు. కరీంనగర్‌లోని రెనీ హాస్పిటల్‌లో ప్రెస్ మీట్ నిర్వహించి ఈ సదస్సులకి సంబంధించిన టీఓఎస్ఏసీఓఎన్ 2024 పోస్టర్‌ను ఆవిష్కరించి వివరాలు ఆయన వెల్లడించారు. ఈ సదస్సు ఆర్థోపెడిక్ విద్యార్థులకు, ఆర్థోపెడిక్ వైద్యులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ శిబిరంలో నేటి ఆర్థోపెడిక్ వైద్య విధానంలో ఆధునిక పద్ధతుల ఆవిష్కరణలు, నూతన వైద్య విధానాలను వివరించడం జరుగుతుందన్నారు. సదస్సును విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ ప్రెస్ మీట్‌లో టీఓఎస్ఏసీఓఎన్ ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ మోతీలాల్, కొ చైర్మన్ డాక్టర్ నర్సింహులు, కొ ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ వంశీధర్ రెడ్డి, కోశాధికారి డాక్టర్ వేముల చంద్రశేఖర్, సైంటిఫిక్ కమిటీ చైర్మన్ డాక్టర్ వెంకటరెడ్డి, కోచైర్మన్ డాక్టర్ పవన్ శర్మ, సీనియర్ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ వి.రాంరెడ్డి, డాక్టర్ శివకుమార్, డాక్టర్ చొక్కారపు రాము, డాక్టర్ వంశీ చాట్ల, డాక్టర్ వేణు, డాక్టర్ కృష్ణ కుంకుమల్ల, డాక్టర్ అభిలాష్, డాక్టర్ కీర్తన తదితరులు పాల్గొన్నారు.



# అబ్బిడిపల్లి సర్పంచ్ పాలకవర్గం వీడ్కోలు సమావేశం





-- సర్పంచ్ పాలకవర్గానికి ఘన సన్మానం

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండలంలోని అబ్బిడిపల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గం పదవీకాలం ముగియడంతో బుధవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఒజ్జ కోమలత శ్రీనివాస్ మాటట్లాడుతూ...... గతంలో మా అబ్బిడిపల్లి ని చీకటిపల్లె అనే పేరుతో పిలిచేవారు తర్వాత అబ్బిడిపల్లి గ్రామంగా పిలుస్తారు, గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం కేసీఆర్ మండలంలోని కొన్ని గ్రామాలను నూతన గ్రామపంచాయతీ లుగా ఏర్పాట్లు భాగంగా అబ్బిడిపల్లి గ్రామాన్ని గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయడానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డికి ఎంపిపి రేణుకాదేవి కి, ఎంపిడివో సత్తయ్యకు అప్పుడున్న తహశీల్దార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ గ్రామ పంచాయతీ మొట్టమొదటిసారిగా నూతన సర్పంచ్ పాలకవర్గాన్ని ఏకగ్రీవం కావడానికి సహకరించిన నాయకులకు, ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ గ్రామపంచాయతీ అభివృద్ధికి, సహకరించిన నాయకులకు, అధికారులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిపి కునారపు రేణుక దేవి, ఎంపిడివో జి. సత్తయ్య మాట్లాడుతూ.... ఏర్పాటు అయ్యే కొత్త గ్రామపంచాయతీల పేర్లలో అబ్బిడిపల్లి గ్రామపంచాయతీ పేరు లేదని ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ భర్త శ్రీనివాస్ గట్టి పట్టుదలతో పట్టు వదలని విక్రమార్కుడిలా పట్టుపట్టి నాయకుల చుట్టూ అధికారుల చుట్టూ తిరిగి గ్రామపంచాయతీని సాధించుకున్న ఘనత సర్పంచ్ కోమలత శ్రీనివాస్ లకే దక్కుతుందని వారన్నారు. గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా హరితహారం మొక్కలను అదే విధంగా స్మశాన వాటిక, సెగ్రిగేషన్ షెడ్డు, డంపింగ్ యార్డ్, సామూహిక మరుగుదొడ్లు, గ్రామంలో అనేక సిసి రోడ్డు చేసి గ్రామాన్ని అభివృద్ధిలో ముందు ఉంచారని అన్నారు. అలాగే సదాశయ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన నేత్రదాన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో అబ్బిడిపల్లి గ్రామాన్ని ఉంచారన్నారు. పదవులు ఉన్నా లేకున్నా కానీ ప్రేమలు, అభిమానాలు ఉండాలని, ప్రజలకు సహాయ సహకారాలు అందించే వాడే నాయకుడని వారన్నారు. అనంతరం సర్పంచ్ పాలకవర్గం ఎంపిపి, ఎంపిడివో, అధికారులకు, పాత్రికేయ మిత్రులను గ్రామంలో సహకరించిన పెద్దలను సన్మానించారు. గ్రామ ప్రజలు, ప్రజా ప్రతి నిధులు, అధికారులు గ్రామ సర్పంచ్ పాలక వర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునారపు రేణుకాదేవి, ఎంపి డివో జి. సత్తయ్య, ఎంపివో వాజీద్, సూపరింటెంట్ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ వెంకట చారి, సర్పంచ్ ఒజ్జ కొమలత శ్రీనివాస్, ఉప సర్పంచ్ తంగేళ్ళ నర్సింహ రెడ్డి, వార్డు సభ్యులు జింకిరి కోమల, దొంగల లత, మిసరగొండ తిరుపతి, నాగుల మల్యాల సంతోష్, సిసి విజయ, మద్దెల నర్సయ్య, బానోతు బిక్కు, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎండి. యాసిన్, అంగన్ వాడీ టీచర్, జింకిరి సరిత, ఆశా వర్కర్ కందుల పద్మ, వివిధ గ్రామపంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గూటికి చేరిన నేరెళ్ల సర్పంచ్ దంపతులు

- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన
- కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**

తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల గ్రామ సర్పంచ్ బొబ్బల మంజూల మల్లేశం దంపతులు జడ్పిటిసి పుర్మాని మంజూల లింగారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన సర్పంచ్ దంపతులకు మహేందర్ రెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ నియంత, నిరంకుశ పాలనకు చరమ గీతం పాడి ప్రజా పాలనను తెచ్చుకున్నారని అన్నారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త రాష్ట్ర పురోభివృద్ధికి పాటు పడాలని తెలిపారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ ఆశయాలకు అనుగుణంగానే పని చేయాలని పేర్కొన్నారు. పాత, కొత్త తేడా లేకుండా ప్రతి ఒక్కరూ కలిసి కట్టుగా పని చేసి, ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉండాలని సూచించారు. రాష్ట్రం వస్తే బతుకులు బాగు పడతాయని అనుకున్నామని, కానీ బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏం మారలేదని అన్నారు. మిగులు బడ్జెట్‌గా ఉన్న రాష్ట్రాన్ని 7లక్షల కోట్ల అప్పుగా చేసిన ఘన కెసిఆర్‌దని అన్నారు. నేరెళ్ల పేరు దేశం మొత్తం తెలిసింది ఇసుక దొంగల వల్లనే అని అన్నారు. ఇసుక లారీల కింద పేద ప్రజలు చనిపోయిన ఇక్కడి ఎమ్మెల్యే [illegible] వట్టించుకున్న పాపాన పోలేదని, దళితులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి, నానా హింసలు పెట్టారని, నియంత, నిరంకుశ పాలన సాగిందని అన్నారు. ఆరు గ్యారెంటీలను ఖచ్చితంగా అమలు చేస్తామని అన్నారు. మాట ఇస్తే మడమ తప్పని నైజం కాంగ్రెస్ పార్టీదని అన్నారు. సర్పంచ్‌లకు బిల్లులు ఇవ్వని మీరు సర్పంచ్‌ల పక్షాన పోరాడుతామని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. ప్రజల కోసం పని చేసిన సర్పంచ్‌లకు మేం బిల్లులు ఇస్తామని తెలిపారు. ఫిబ్రవరి నెలలో రెండు గ్యారెంటీలు అమలు చేస్తామని తెలిపారు. పాలకులం కాదు ప్రజలకు సేవకులమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్, ఎంపిటిసిలు రాము, జలంధర్, జిల్లా నాయకులు వైద్య శివ ప్రసాద్, లింగాల భూపతి, లింగారెడ్డి, తిరుపతి రెడ్డి, కృష్ణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు గుగ్గిళ్ల శ్రీకాంత్ గౌడ్, పొన్నాల పరుశ రాం, మునిగల రాజు, మల్లేష్ యాదవ్, గుగ్గిళ్ల భరత్, కల్లెం శ్రీనివాస్ రెడ్డి, కోల శంకర్, లక్ష్మణ్, మాధవ రెడ్డి, మహేష్, చిలుక శ్రీను, మిరాల శ్రీను, నారాయణ తదితరులున్నారు.



# ప్రత్యేక సర్వసభ్య సమావేశం

**బీబీనగర్, జనవరి 31 ప్రభాతవార్త**

బీబీనగర్ మండల పరిషత్ ప్రత్యేక సర్వసభ్య సమావేశం ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ అధ్యక్షతన బుధవారం సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా 2024-25 సం.రం 15వ వార్షిక సంఘం నిధులతో కార్యాచరణ ప్రణాళిక తయారు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీవాణి, సూపరిండెంట్ హరి, సర్పంచు లు, ఎంపిటిసిలు తది తరులున్నారు.



# కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి రూ. 30వేల విరాళం అందజేత

**మల్యాల, ప్రభాత వార్త:**

మల్యాల మండల కేంద్రంలోని బ్లాక్ చౌరస్తా వద్ద తెలంగాణ ముద్దుబిడ్డ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ భారీ విగ్రహం ఏర్పాటుకు మండల కేంద్రంకు చెందిన పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు వడ్డేప్లి పావని శశాంక్, వడ్డేపల్లి శ్రీనివాస్ లు రూ. 30వేల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా శశాంక్ మాట్లాడుతూ... వడ్డేపల్లి అనురాధ జ్ఞాపకార్థం బాపూజీ విగ్రహానికి విరాళం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శశాంక్ ను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో పాటు పద్మశాలి సంఘం నాయకులతో పాటు గ్రామస్థులు అభినందించారు.

# పానునంది శ్రీనిదిని అభినందించిన తిమ్మాపూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.స్వామి,ఎస్సైచేరాలు..

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామానికి చెందిన పారునంది శ్రీనిది ఎల్ యం డి లోని కేంద్రీయ విద్యాలయంలో 9 వ తరగతి చదువుతుంది. తండ్రి చంద్రయ్య వికలాంగుడు. హనుమకొండ పరకాల లో జరిగిన 33వ అంతరాష్ట్ర ఓపెన్ కరాటే చాంపీయన్ షిప్ 2024 ఈ నెల 7 న జరుగగా కుమిటీలో కటా విబాగంలో గోల్డ్‌మెడల్ సాదించింది. అలాగే ఈ నెల 28న మంచిర్యాలలో నిర్వహించిన మెదటి ఐకేఎఫ్ జాతీయ ఓపెన్ టూ ఆల్ స్టయిల్స్ కరాటే చాంపీయన్ షిఫ్ 2024 పి ఎస్ ఆర్ కరాటే కప్‌లో కముటీలో కటా లో బంగారు పతకం సాదించింది. పరకాల, మంచిర్యాలో గ్రాండ్ చాంపియన్ సాదించింది ఈమె గతంలో జాతీయ, అంతర్జాతీ స్థాయి, రాష్ట్ర స్థాయిలో పలు పతకాలు సాదించింది. ఈమెను తిమ్మాపూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కర్రె స్వామీ, ఎస్సై బొల్లం చేరాలు అబినందించారు. ఈసందర్భంగా వారు మాట్లడుతూ మరెన్నో పతకాలు సాదించాలని కోరారు. విద్యతో పాటుగాకరాటేలో రానించాలని సూచించారు. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీనిది కరాటేలో రానించడం హార్షనీయమని సీఐ స్వామి అన్నారు.

# ప్రాధమిక ఆరోగ్య సెంటర్‌ను సందర్శించిన సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మీ

**బీబీనగర్, జనవరి 31 ప్రభాతవార్త**



బీబీనగర్ మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ సమీపంలో గల నాలుగు నెలల క్రితం వైద్యం ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్‌గుప్తా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండేలా కృషి చేస్తున్న వైద్య బృందానికి, వైద్య బృందాన్ని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెలుతున్న ఆశా వర్కర్లు, అంగన్‌వాడిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచు దస్తగిరి, వార్డు సభ్యులు బెండ ప్రవీణ్, పొట్ట అంజి, మంగ లత లింగేష్, గోరుకంటి సత్యలక్ష్మీ, వైద్య సిబ్బంది, అంగన్‌వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు తదితరులున్నారు.

## పదవీ ఉన్నా... లేకున్నా... ప్రజలతోనే ఉంటా - మద్దకుంట సర్పంచ్ భాగ్యశ్రీ



ముస్తాబాద్, ప్రభాతవార్త.

పదవీ ఉన్నా... లేకున్నా... ప్రజలతోనే ఉంటానని మద్దకుంట సర్పంచ్ జనగామ భాగ్యశ్రీ శరత్ రావు అన్నారు. సర్పంచ్‌ల పదవీ కాలం ముగుస్తుండటంతో ముస్తాబాద్ మండలం మద్దకుంట గ్రామ సర్పంచ్ జనగామ భాగ్యశ్రీ శరత్ రావు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ పాలక వర్గానికి బుధవారం ఆత్మీయ సన్మానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి శరత్ రావు పాల్గొని మాట్లాడారు. పదవీ బాధ్యతలు చేపట్టి విజయవంతంగా ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వారి సేవలను కొనియాడారు. ఈ ఐదు సంవత్సరాలలో మాజీ మంత్రి కెటిఆర్ సహకారంతో రైతు వేదిక, ప్రగతి భవన్, నూతన గ్రామ పంచాయతీ భవనం, పల్లె ప్రకృతి వనం, వైకుంఠ దామంతో గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. గ్రామ సర్పంచ్ జనగామ భాగ్యశ్రీ శరత్ రావు మాట్లాడుతూ దేశంలోనే ఇరవై గ్రామ పంచాయతీలకు ఉత్తమ అవార్డులు వస్తే తెలంగాణకు అందులో పది అవార్డులు వచ్చాయని, అందులో మన గ్రామానికి కూడా అవార్డు వచ్చిందని గుర్తు చేశారు. ఇదంతా గ్రామస్తుల సహకారం, గ్రామ పంచాయతీ సిబ్బంది, పాలక వర్గం సమష్టి సహకారంతోఏ సాధ్యమైందని వెల్లడిస్తూ, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అధికారం ఉన్న లేకున్న గ్రామాభివృద్ధి, గ్రామ ప్రజల కోసం పని చేస్తానని అన్నారు. కార్యక్రమంలో పాలక వర్గం, తదితరులున్నారు.

## మాజీ మంత్రి కెటిఆర్ అహంకారంతోనే బిఆర్ఎస్ కుప్ప కూలింది: కేకే మహేందర్ రెడ్డి



ముస్తాబాద్, ప్రభాతవార్త.

మాజీ మంత్రి కెటిఆర్ అహంకారంతోనే సిరిసిల్ల నియోజక వర్గంలో నూటికి డెబ్బై శాతం బిఆర్ఎస్ కుప్ప కూలిందని, బిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరబోతున్నారని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి అధ్యక్షతన విలేకరుల సమావేశం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మంగళవారం బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. పార్టీలో పాత వారికి, నూతనంగా జాయినింగ్ కాబోతున్న వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. కెటిఆర్ పాలనలో నియోజక వర్గంలో ఇసుక మాఫియా, ల్యాండ మాఫియా లాంటివి అధికంగా జరిగాయని, కొంత మందికే ప్రాధాన్యత ఇవ్వడం వల్ల కార్యకర్తలు ఇబ్బందులు పడ్డారని, ఈ నేపథ్యంలో పెద్ద ఎత్తున గులాబీ నాయకులు గుడ్ బాయ్ చెప్తూ కాంగ్రెస్‌లో చేరుతున్నారని వెల్లడించారు. శాంతియుత వాతావరణంలో రాష్ట్రం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జడ్పిటిసి గుండం నర్సయ్య, పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు, ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, జిల్లా కార్యదర్శి మిర్యాల్ కార్ శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కలకొండ కిషన్ రావు, సింగల్ విండో చైర్మన్ అన్నం రాజేందర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి మేరుగు యాదగిరి గౌడ్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిట్నేని అంజన్ రావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు తలారి నర్సింలు, నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి, తాడేపు కొమురయ్య, దీటి నర్సింలు, కొప్పు రమేష్, కొండల్ రెడ్డి, రంజన్ నరేష్, విద్యార్థి నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అసమానతలను తొలగించాలని పోరాడిన గద్దర్

ముస్తాబాద్, ప్రభాతవార్త.

తెలంగాణ పోరాట యోధుడు, ప్రజల కోసం నిరంతరం పోరాటం చేసిన గొప్ప వ్యక్తి, సమాజంలో అసమానతలను తొలగించాలని పోరాటం చేసిన యోధుడు ప్రజా యుద్ధ నౌక గద్దర్ అని జడ్పిటిసి గుండం నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి అన్నారు. గద్దర్ జయంతి వేడుకలను రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద నిర్వహించారు. పెత్తందారుల, భూ స్వాముల వ్యవస్థను రూపుమాపడానికి, బడుగు, బలహీన వర్గాల ప్రజ కోసం నిరంతరం పోరాటం చేసిన నాయకుడు గద్దర్ అని, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా ప్రతీ ఒక్కరూ తీసుకోవాలని అన్నారు

## గ్యాస్ వినియోగదారులకు అందుబాటులో ఈ కెవైసి సేవలు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల కేంద్రంలోని రానాప్రతాప్ గ్యాస్ ఏజెన్సీ ఇండియన్ గ్యాస్ వినియోగదారుల కోసం మండలంలోని ప్రతి గ్రామంలో ఈ కెవైసి సేవలు అందించడం జరుగుతుందని కాంగ్రెస్ ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని గ్రామాల ప్రజలు ఈ కెవైసి కోసం గ్యాస్ ఏజెన్సీ వరకు వెళ్లడం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లగా, మంత్రి ఆదేశాలతో గ్యాస్ ఏజెన్సీ వారితో తాను మాట్లాడటం జరిగిందని తెలిపారు. వారు సానుకూలంగా స్పందించి ముత్తారం మండలంలోని ప్రతి గ్రామానికి ఒక రోజు కేటాయించి, గ్యాస్ వినియోగదారులకు ఈ కెవైసి చేయడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. సమస్యకు పరిష్కారం చూపిన మంత్రి శ్రీధర్‌బాబుకు ఈసందర్భంగా గ్రామ ప్రజల పక్షాన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కెవైసి సేవలను గ్యాస్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్‌లో చేరిన సింగల్ విండో డైరెక్టర్లు



ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండల బిఆర్ఎస్ పార్టీ సింగల్ విండో డైరెక్టర్లు రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ చేరిన వారిలో డైరెక్టర్లు గుజ్జ గోపాల్ రావు, ఏలువాక కొమురయ్య, నాయిని పార్వతీ ఉన్నారు. వారికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పులిపాక నగేష్, నాయకులు శ్రీనివాస్, యాదగిరి రావు, శ్రీనివాస్ తదితరులున్నారు.

## విద్యార్థులకు సివిల్ యూనిఫారంలు అందజేసిన అశోక్‌కు ఘన సన్మానం





ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం లక్కారం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలోని 120 మంది విద్యార్థినీ, విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన కురాకుల అశోక్ తన తండ్రి కురాకుల రాజయ్య జ్ఞాపకార్థం సివిల్ యూనిఫారంలను అందజేశారు. సుమారు 120 మంది విద్యార్థినీ, విద్యార్థులకు గాను 60వేల విలువ గల సివిల్ యూనిఫారాలను విద్యార్థినీ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా సివిల్ యూనిఫారాలను అందజేసిన కురాకుల అశోక్‌ను సర్పంచ్ అత్తె లలిత, మాజీ ఎంపిపి, రైతు బంధు కన్వీనర్ అత్తె చంద్రమౌళి శాలువా కప్పి ఘనంగా సత్కరించి, ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో హైస్కూల్ చైర్మన్ కనవేన రవి, ప్రైమరీ పాఠశాల చైర్మన్ రాజబాపు, హైస్కూల్ హెచ్ఎం సుహాసిని, ప్రైమరీ హెచ్ఎం నాగరాజు, ఉపాధ్యాయులు రాజేశ్వర్ రావు, రవీందర్ రెడ్డి, ఓదెలు, శంకరయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బోరును ప్రారంభించిన ఎంపిపి మానస

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలం పాపయ్యపల్లె గ్రామంలో మండల ప్రజా పరిషత్ నిధులతో శ్మశాన వాటిక వద్ద వేసిన బోర్‌ను సర్పంచ్ నక్క రేవతితో కలిసి ఎంపిపి పడగల మానస ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్మశాన వాటిక కోసం మండల పరిషత్ నిధులటు ఒక లక్ష 90వేల రూపాయలు ఎంపిటిసి దుర్గాప్రసాద్ నిధుల నుంచి కేటాయించడం జరిగిందని అన్నారు. బోరు కేటాయించిన ఎంపిటిసికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నక్క రేవతి కొమురయ్య, ఎంపిటిసి దుర్గాప్రసాద్, ఉప సర్పంచ్ పరుశ రాములు, వార్డు సభ్యులు పుష్పలత, వెంకట రెడ్డి, శ్రీనివాస్, తిరుపతి, బాలయ్య, ఐలయ్య, సాయి ప్రసాద్, బాలయ్య, నక్క తిరుపతి, రాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల వార్త



## సివిల్ రైట్స్ డే



రుద్రంగి ప్రభాతవార్త :

రుద్రంగి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో తాసీల్దార్ శ్రీలత ఆధ్వర్యంలో బుధవారం సర్పంచ్ తర్రె ప్రభలత బుధవారం గ్రమ ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలెక్టర్ గారి ఆదేశానుసారం సివిల్ రైట్స్‌డే నిర్వహించడం జరిగిందన్నారు. భారత రాజ్యాగం ప్రజలందరికి సమానమైన హక్కులు కల్పించడం జరిగిందన్నారు. పౌరులకు ఏమైన సమస్యలు ఉంటే అధికారులతో చర్చించి పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. కులం పేరుతో దూషించవద్దని, ఎవరైన కులవివక్ష పాటించినట్లయితే చట్టపరమైన చర్యల తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సుధాకర్, కార్యదర్శి రాందాస్, నాయకులు, పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## నాగేపల్లిలో శ్రీ జ్ఞాన సరస్వతీ దేవి విగ్రహ ప్రతిష్టాపన



రామగిరి-ప్రభాతవార్త

జ్ఞాన సంపదను ప్రసాదించే చదువుల తల్లీ శ్రీ సరస్వతీ దేవి అని నాగేపల్లి సర్పంచ్ కొండవేణ ఓదెలు యాదవ్ అన్నారు.రామగిరి మండలం నాగేపల్లి ప్రభుత్వ పాఠశాలలో బుధవారం సర్పంచ్ కొండవేణ ఓదెలు యాదవ్ ఆద్వర్యంలో అయ్యగారు సముద్రాల శ్రీనివాస్ వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శ్రీ జ్ఞాన సరస్వతీ దేవి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ జ్ఞాన సరస్వతీ దేవి ఆశిస్సులతో విద్యార్థులు ఏకాగ్రత,పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు పొందాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఇనుముల రమేష్,ఎంపీఓ కాటం భాస్కర్,కార్యదర్శి గొర్రె సంతోష్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ,ఉప సర్పంచ్ అనిల్,ఆలయ కమిటీ చైర్మన్ వేగోళపు శ్రీనివాస్,నాయకులు కొండవేణ ప్రభాకర్,కొండవేణ సుధాకర్,వేగొళపు సంతోష్,నాడెం శ్రీనివాస్,నేరెళ్ళ ప్రదీప్,దొమ్మటి కిరణ్ మరియు పాఠశాల ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు,విధ్యార్థిని,విధ్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి తోడ్పాటు అందించిన ప్రతీ ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు

ముస్తాబాద్, ప్రభాతవార్త.

2019 నుంచి 2024 వరకు ఐదు సంవత్సరాలు ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, గ్రామ పంచాయతీ అభివృద్ధికి తోడ్పాటు అందించిన ప్రతీ ఒక్కరికి సర్పంచ్ కాశోల్ల పద్మ దుర్గాప్రసాద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సర్పంచ్‌ల పదవీ కాలం ముగుస్తుండటంతో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉప సర్పంచ్ కృష్ణవేణి బాలకృష్ణ గౌడ్, వార్డు సభ్యులు అంకని దుర్గవ్వ, అంకని మానస, మచ్చ రాజు, కాశోల్ల రామస్వామి, చింతకింది నర్సవ్వ, జెల్ల రాజు, కర్రోల్ల నర్సింలకు, గ్రామ పారిశుధ్య కార్మికులను సర్పంచ్ కాశోల్ల పద్మ దుర్గాప్రసాద్ శాలువా కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపికలను అందజేసి, ఆత్మీయంగా సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

**మొదటి పేజి తురువాయి..**

10సంవత్సరాలు అధికారంలో ఉన్న గ్రామస్థాయి నేత నుండి రాష్ట్రస్థాయి నేత వరకు రాజ్యాధికారాన్ని అనుభవించిన వాళ్లే.. ఇప్పుడు రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడంతో.. మండల స్థాయి నుండి జిల్లా పరిషత్ వరకు ఉన్న నాయకులు కాంగ్రెస్ పార్టీవైపు చూస్తున్న ఈ తరుణంలో మొట్టమొదటనే కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట మున్సిపాలిటీకి చెందిన 13మంది బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు ఒక్కసారిగా బిఆర్ఎస్ పార్టీకి.. ఆ పార్టీ శాసనసభ్యునికి బిగ్ షాక్ ఇచ్చారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. బుధవారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్‌బాబు, రాష్ట్ర కాంగ్రెస్ పిసిసి సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి, సీనియర్ నాయకుడు తుమ్మేటి సమ్మిరెడ్డి ఆధ్వర్యంలో 13మంది కౌన్సిలర్లు ఉదయమే హైద్రాబాద్‌కు తరలివెళ్లారు. 13మంది కౌన్సిలర్లు ఒక చోట సమావేశమై జమ్మికుంట మున్సిపాలిటీలో గత 40రోజులుగా జరుగుతున్న పరిణామాలలో భాగంగా అనివార్య కారణాల వల్ల మున్సిపాలిటీలో మెజార్టీ సభ్యులము ఉన్న ఆవిశ్వాసంలో నెగ్గలేకపోయమని, దానికి ప్రధాన కారణం ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావులు తమ క్యాంపుపై దాడి చేసి, తమ సభ్యులను కొందరిని అపహరించుకోనిపోవడం వల్ల ఆవిశ్వాస తీర్మాణంలో సక్సెస్ కాలేకపోయామని, 13మంది కౌన్సిలర్లలో మేడిపల్లి రవీందర్, మారపెల్లి భిక్షపతిలు వాపోయారు. మున్సిపాలిటీలో ప్రజాస్వామ్యం కనుమరుగైందని, ఆవినీతి అక్రమాలు రాజ్య మేలుతున్నాయని, మాకు బిఆర్ఎస్ పార్టీపై విశ్వాసం కొల్పోయామని 13మంది రాజీనామా చేసి, జిల్లా పార్టీ అధ్యక్షులకు, బిఆర్ఎస్ పార్టీ అధిష్టానానికి పంపుతున్నట్లు లేఖ విడుదల చేసారు. అనంతరం



బుధవారం సాయంత్రం 13మంది కౌన్సిలర్లు బొంగొని వీరన్న, మారపెల్లి బుచ్చయ్య, మేడిపల్లి రవీందర్, ఎలగందుల స్వరూప, పిట్టల శ్వేత, పొనగంటి సారంగం, పొనగంటి రాము, బిట్ల కళావతి, కూతాడి రాజయ్య, దేశిని రాధ, గుల్లి పూలమ్మ, దిడ్డి రాంమ్మోహన్, రావికంటి రాజ్‌కుమార్‌లు రాజీనామా చేసి రాష్ట్ర బిసి వెల్ఫేర్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకుని ఆ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా జమ్మికుంట ప్రజలకు సంక్షేమ పథకాలు మరింత చేరువ చేస్తామని, కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న 13మంది కౌన్సిలర్లు తేల్చిచెప్పారు. ఒక్కసారిగా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట మున్సిపాలిటీలో చిలికి చిలికి గాలివానలా మారిన ఆవిశ్వాస తీర్మాణాల సంఘటనలు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామాలు చేయడంతో ఆ పార్టీకి ఎదురుదెబ్బ అని చెప్పాలి. బిఆర్ఎస్ పార్టీ నుండి అధికార కాంగ్రెస్ పార్టీలోకి వలసలు ఇప్పటి నుండి కొనసాగడానికి భారీ సుగణమైందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో ఇంక ఎలాంటి సంఘటనలు చోటు చేసుకుంటాయో.. ఎవరి దారి ఆ గట్టుకో.. లేక ఈ గట్టు వైపో.. వేచి చూస్తేగానీ తెలుస్తుంది.

## 6న ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఠాణా దివాస్

**ముస్తాబాద్, ప్రభాతవార్త:** 6న మంగళవారం ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఠాణాదివాస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ముస్తాబాద్ మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఒక ప్రకటనలో తెలిపారు. శాంతి భ ద్రతలను పరిరక్షించడంలో పోలీసు శాఖ కీలకంగా వ్యవహరిస్తుందని, ప్రజా సమస్యల పరిష్కారమే ఇతి వృత్తంగా క్షేత్ర స్థాయిలో నెలకొన్న సమస్యలను తెలుసుకొని, ప్రజల నుంచి స్వయంగా విన్నపాలు స్వీకరించి, వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడం కోసం ఈ కార్యక్రమాన్ని ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఉదయం 10.30గంటల నుంచి అందుబాటులో ఉండి మండల ప్రజల నుంచి అర్జీలను స్వయంగా స్వీకరించి, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కేసులను, గ్రామాల్లో నెలకొన్న శాంతి భద్రతల సమస్యలను చట్టపరంగా పరిష్కరించనున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని గ్రామాల ప్రజలు ఈ వకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ సమస్యలు, ఫిర్యాదులను తమ దృష్టికి తీసుకు వచ్చి పరిష్కరించుకోవాలని ఎస్పీ అఖిల్ మహాజన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## త్వరలో సీతారాంపూర్ పొల్కమ్మ చెరువులోకి మిడ్ మానేర్ కాలువ నీరు

**మంత్రి పొన్నం ప్రభాకర్ సూచన మేరకు ఇరిగేషన్ శాఖ అధికారుల సందర్శన**



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలం సీతారాంపూర్ గ్రామ చెరువును మిడ్ మానేర్ కాలువ నీటితో నింపాలని కోరుతూ ఇటీవల గ్రామంలో పంచాయితీ కార్యాలయ భవన ప్రారంభోత్సవ పర్యటన సమయంలో భాగంగా రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు గ్రామా ప్రజలు వినతి పత్రం అందజేసిన విషయం తెలిసిందే. ఇట్టి వినతి పత్రం మేరకు మంత్రి సూచనతో ఇరిగిగేషన్ శాఖ అధికారులు బుధవారం రోజున సీతారాంపూర్ గ్రామ శివారులో గల ఇందుర్తి నుండి సైదాపూర్ వరకు గల మిడ్ మానేర్ కాలువ నీరు సీతారాంపూర్ గ్రామ పొల్కమ్మ చెరువులోనికి ఫిడింగ్‌కు గల అవకాశాలు క్షేత్రస్థాయిలో 47.33కి.మీ, ప్యాకేజీ-3, వద్ద పరిశీలించారు. అనంతరం ఇతర గ్రామాల ప్రజలతో సందర్శించి సర్వే కూడా నిర్వహించారు. ఈ సర్వేలో ఇరిగేషన్ శాఖ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ మధుసూదన్, ఏఈ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం నర్సయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సర్వేకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో మంత్రికి తగు చర్యల నిమిత్తం సమర్పించబడునని సదరు అధికారులు తెలిపారు. మొత్తానికి త్వరలో సీతారాంపూర్ గ్రామ చెరువు మిడ్ మానేర్ నీటితో నిండి కళ కళలాడ బోతుందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కాల్వశ్రీరాంపూర్ లోని కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్





**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** రాబోయే ఇంటర్,పదవతరగతి పరీక్షలకు ప్రణాళికబద్దంగా విద్యార్థులను సన్నద్ధవ చేయాలనీ,ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాస్తే మంచి ఫలితాళు సాధించవచ్చని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అన్నారు. నిర్దేశించిన సామాగ్రి వినియోగిస్తూ మెనూ ప్రకారం రుచికరమైన భోజనం పిల్లలకు సకాలంలో అందించాలని,పిల్లల భోజన విషయంలో పౌష్టికాహారం,తాజా ఆహారం మాత్రమే వినియోగించాలని సూచించారు.పాఠశాలలో తక్కువ బరువున్న విద్యార్థినులకు అదనపు డైట్ అందించేలా చర్యలు తీసుకోవాలని,పరీక్షల నేపథ్యంలో ప్రత్యేక తరగతులు నిర్వహించి పాఠశాల తక్కువ బరువున్న విద్యార్థినులకు అదనపు డైట్ అందించేలా చర్యలు తీసుకోవాలని,పరీక్షల నేపథ్యంలో ప్రత్యేక తరగతులు నిర్వహించి పిల్లలు అధిక సమయం చదువుకునేలా కేజీబీవీ లోని అధికారులు చొరవ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట మండల విద్యాశాఖ అధికారి రాజారాం, హెడ్మాస్టర్ సునీత, కేజీబీవీ హెడ్మాస్టర్ శ్రీదేవి, స్థానిక తహసీల్దార్ జహీద్‌పాషా, తదితరులు పాల్గొన్నారు.

## మైనింగ్ అధికారుల తనిఖీలు

**పాలకుర్తి, ప్రభాతవార్త:** మండలంలోని జయ్యారం, కన్నాల బోడగుట్ట క్రషర్స్ క్వారీల్లో జిల్లా మైనింగ్ అధికారులు గత నాలుగు రోజుల నుంచి తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం జయ్యారంలోని క్వారీలను జిల్లా గనులు, భూగర్భ శాఖ టెక్నికల్ సహాయకులు రేణుక తనిఖీలు నిర్వహించారు. జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ జువాలజీ ఆదేశాల మేరకు ఈ ఆకస్మిక తనికీలు నిర్వహించడం జరిగిందని రేణుక పేర్కొన్నారు. క్వారీల పరిధి, అనుమతి పత్రాలను పరిశీలించడం జరిగిందని, అలాగే నిబంధనలకు విరుద్ధంగా ఓవర్ లోడ్‌తో వెళ్తున్న పలు టిప్పర్లకు జరిమానాలు విధించడం జరిగిందని అన్నారు. కన్నాల క్వారీల వద్ద అధిక లోడ్‌తో వెళ్తున్న రెండు టిప్పర్లకు 18వేల రూపాయల జరిమానా వేయడం జరిగిందని రేణుక వివరించారు.



## 6 లోపు మైనారిటీ విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలి

**- రాజన్న సిరిసిల్ల జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి గంగయ్య**

**సిరిసిల్ల బ్యూరో, జనవరి 31, ప్రభాతవార్త :** మైనారిటీ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలల్లో ప్రవేశం పొందడానికి అర్హత ఉన్న విద్యార్థులు ఫిబ్రవరి 6 లోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి బి గంగయ్య కోరారు. సంక్షేమ అధికారి గంగయ్య అద్యక్షతన బుదవారం జిల్లాలోని రీజినల్ కో ఆర్డినేటర్, జిల్లా విజిలెన్స్ అదికారులు, సంబందిత ప్రిన్సిపాల్‌లతో కలెక్టరేట్‌లోని కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది గురుకుల పాఠశాల, కళాశాలల్లో ప్రవేశాల కోసం మైనారిటీ జనాభ అధికంగా ప్రాంతాలలో తిరిగి అవగాహన కల్పిస్తూ విద్యార్థులను చేర్పించాలన్నారు. జిల్లాలో 204-25 విద్యా సంవత్సరానికి సిరిసిల్ల, వేములవాడ బాలికల పాఠశాల, కళాశాలల్లో ఐదవ తరగతి, ఇంటర్మీడియట్ ఎంఎల్‌టి, ఎల్‌ఎం అండ్ డిటి, ( మెడికల్ ల్యాబ్ టెక్నిషియన్, డైరీ టెక్నాలజీ) వృత్తి విద్యా కోర్సులలో మొదటి సంవత్సరం ప్రవేశం పొందడానికి అర్హత ఉన్న విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎండి సర్వర్ మియా, జిల్లా విజిలెన్స్ అధికారి షౌకత్ అలీ, అహ్మద్ అలీ, ప్రిన్సిపాల్ ఉరూస్ పాతిమా, సిరిసిల్ల గురుకుల బాలికల ప్రిన్సిపాల్ రాజేష్, వేములవాడ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.



# బహుళ జాతి కంపెనీలకు కొమ్ము కాస్తున్న కేంద్ర ప్రభుత్వం



**- కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలు తిప్పి కొట్టాలి**

**- జిల్లా కలెక్టర్‌కు సమ్మె నోటీసు ఇచ్చిన కార్మిక సంఘాల ప్రతినిధులు**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** బహుళ జాతి కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం కొమ్ము కాస్తున్నదని కార్మిక సంఘాల జెఏసి నాయకులు కడారి సునీల్, మద్దెల శ్రీనివాస్, ఎర్రవెల్లి ముత్యం రావు, దామోదర్ రెడ్డి, కె.విశ్వనాథ్, గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, ఈ.నరేష్, మాతంగి రాయమల్లు అన్నారు. ఫిబ్రవరి 16న దేశ వ్యాప్తంగా జరుగబోయే సార్వత్రిక సమ్మెలో సంఘటిత, అసంఘటిత కార్మికులు, ఉద్యోగులు, గ్రామీణ కూలీలు, వ్యవసాయ రైతులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కలెక్టర్‌కు ఫిబ్రవరి 16న జరిగే సమ్మెపై కార్మిక సంఘాల నాయకులు నోటీసు ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలు తిప్పి కొట్టాలని, ఇందుకు ఫిబ్రవరి 16న జరిగే సమ్మెను గ్రామ పంచాయతీ, సింగరేణి కాంట్రాక్ట్, ఎన్టీపీసీ, ఆర్టీసీ, ఎల్ఐసి, పోస్టల్, బ్యాకింగ్, మున్సిపల్, పంచాయతీ, మధ్యాహ్న భోజన వర్కర్స్, ఆశ, అంగన్‌వాడీ, హమాలీ, మార్కెట్ గోదాం, ట్రాన్స్‌పోర్టు, ఔట్‌సోర్సింగ్, మిషన్ భగీరథ వర్కర్స్, ఆల్ డిపార్ట్‌మెంట్ కార్మికులు సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కార్మిక సంఘాల ఐక్య కార్యచరణ సమితి కార్యవర్గం పిలుపునిచ్చింది. కార్యక్రమంలో తోకల రమేష్, పూసాల తిరుపతి, కంది చంద్రయ్య, సల్ల రవీందర్, వేల్పుల కుమారస్వామి తదితరులున్నారు.

## అభివృద్ధిలో భాగస్వామ్యులు కావడం అభినందనీయం



**చందుర్తి, ప్రభాతవార్త.**

గ్రామ అభివృద్ధిలో గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులు, గ్రామ స్థాయి ఉద్యోగులు భాగస్వామ్యులు కావడం అభినందనీయమని చందుర్తి మండలం రామన్నపేట గ్రామ సర్పంచ్ దుమ్ము అంజయ్య అన్నారు. సర్పంచ్‌ల పదవీ కాలం నేటితో ముగుస్తుండగా, చందుర్తి మండలం రామన్నపేట గ్రామ పంచాయతీ సిబ్బందిని బుధవారం సర్పంచ్ దుమ్ము అంజయ్య ఆధ్వర్యంలో సన్మానించారు. ఐదు సంవత్సరాల పాటు గ్రామంలో సేవలందంచిన వార్డు సభ్యులను, గ్రామ స్థాయి ఉద్యోగులను, గ్రామ పంచాయతీ సిబ్బందిని, అంగన్‌వాడీ ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చింతం భూలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి సందీప్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే గ్రామ పంచాయతీ పాలక వర్గాన్ని రెడ్డి సంఘం సభ్యులు సన్మానించారు.

## యోగా మ్యాట్స్ అందజేత



**చందుర్తి, ప్రభాతవార్త.**

చందుర్తి మండలం కట్టలింగంపేట వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు చందుర్తి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో బుధవారం చందుఇర్త సాయి బాబా ఆలయ ఆవరణలో ఎంపిటిసి పులి రేణుక సత్యం, చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ మహమ్మద్ అజీమ్ చేతుల మీదుగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు యోగా మ్యాట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రోజూ యోగ సాధన చేయడం వల్ల ఎలాంటి రోగాలు దరి చేరకుండా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని అన్నారు. యోగాతో దీర్ఘకాలిక రోగాలు కూడా నయమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు శివాల భక్తర్, ఏనుగుల పర్శ రాములు, కాదాసు రవి, మిరుపల్ల ప్రసాద్, అవారి మనోహర్, మల్లారపు రమేష్, అంజి తదితరులున్నారు.

## నేరాల నియంత్రణలో సిసి కెమెరాలు దోహదం



**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**

నేరాలను నియంత్రించడంలో సిసి కెమరాలు ముఖ్య పాత్ర పోషిస్తాయని సుల్తానాబాద్ సిఐ కర్రె జగదీష్ అన్నారు. పట్టణంలోని స్థానిక 5వ వార్డు కౌన్సెలర్ పారుపల్లి జ్ఞానేశ్వరీ గుణపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిసి కెమరాల ప్రారంభోత్సవానికి బుధవారం సిఐ హాజరై, ప్రారంభించి మాట్లాడారు. దొంగతనాలు, గొడవలు, ప్రమాదాలు ఏదైనా సంఘటన జరిగినప్పుడు సిసి కెమరాలు ఎంతో ఉపయోగపడుతాయని, కెమరాలను పెట్టడం కన్న వాటి నిర్వహణ బాధ్యత చాలా ముఖ్యమని అన్నారు. తమ సొంత డబ్బులతో 10 సిసి కెమరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా కౌన్సెలర్ జ్ఞానేశ్వరీ గుణపతిలను సిఐ అభినందించారు. ఈ కార్యక్రమంలోఎస్ఐ విజయేందర్, శివాలయ చైర్మన్ అల్లంకి సత్తయ్య, మాజీ సర్పంచ్ ఆయిల రమేష్, కందుకూరి ప్రకాష్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్తాల రవీందర్, కుమార్, కిషోర్, పాల్గొన్నారు.

## కాలమానిని ఆవిష్కరణ

**చందుర్తి, ప్రభాతవార్త.**

తెలంగాణ జూనియర్ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన కాలమానిని కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశం బుధవారం ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ అసోసియేషన్ వారు ఐకమత్యంగా ఉంటూ కాలమానిని రూపొందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం బాధ్యులు రమేష్ బాబు, శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## క్వార్టర్ల కౌన్సెలింగ్



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**

సింగరేణి ఆర్జీ 2 సిఇఆర్ క్లబ్‌లో జిడికె 11, ఓసిపి 1 ఉద్యోగులలో ఇంత వరకు క్వార్టర్ లేని ఉద్యోగులకు, ఛేంజ్ ఆఫ్ క్వార్టర్స్ కౌన్సెలింగ్‌ను బుధవారం నిర్వహించారు. 422 క్వార్టర్లకు గాను 250 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, కౌన్సెలింగ్‌కి 91 మంది హాజరయ్యారు. ఇందులో 74 మంది క్వార్టర్లను తీసుకున్నారు. కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ జిగురు రవీందర్, ఏరియా రక్షణాధికారి బి.రవీందర్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, పర్సనల్ మెనేజర్ అనిల్ కుమార్, సివిల్ సూపర్ వైజర్ నరేష్, క్వార్టర్ సెక్షన్ ఇన్‌ఛార్జి క్లర్క్ రాంసాగర్ తదితరులున్నారు.

## అన్ని గ్యారెంటీలను ప్రభుత్వం అమలు పరుస్తుంది: ఎమ్మెల్యే



**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

పెద్దపల్లి నియోజక వర్గ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎఫ్ నిధులు 20లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అప్పన్నపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంకు నూతనంగా ఎన్నికైన చైర్మన్ చింతపండు సంపత్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు సమక్షంలో 10 మంది డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు పెద్దపల్లి అభివృద్ధిలో విఫలం అయ్యారని అన్నారు. పెద్దపల్లి అభివృద్ధికి తన సాయశక్తుల కృషి చేస్తానని, నియోజక వర్గానికి నిధులు అధికంగా మంజూరు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం రెండు గ్యారెంటీలను అమలు చేసిందని, త్వరలోనే మిగతా గ్యారెంటీలను అమలు చేసి తీరుతుందని అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లేశం, ప్రభుత్వ అధికారులు, జడ్పిటిసి బండారు రామ్మూర్తి, సందవేన రాజేందర్, ఎడ్లి శంకర్, ఉప్పు రాజు, ఎంపిటిసి నిర్మల శ్రీనివాస్, సూత్రపు ప్రమేష్, విజయ్, రాజేశం, కిషన్, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గట్టయ్య కుటుంబాన్ని పరామర్శించిన వేముల

**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**



పూసాల మాజీ సర్పంచ్, స్వప్నకాలనీ నిర్మాణ బిల్డర్, ఐపిఎస్ స్కూల్ వ్యవస్థాపక అధ్యక్షులు మాటేటి గట్టయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా, ఆయన కుటుంబాన్ని పెద్దపల్లి మాజీ ఎంపీపీ, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల రామ్మూర్తి బుధవారం కుటుంబ సభ్యులను, గట్టయ్య తనయుడు ఇండియన్ పబ్లిక్ పాఠశాల కరస్పాండెంట్ మాటేటి సంజీవ్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా రామ్మూర్తి మాట్లాడుతూ స్వప్నకాలనీ నిర్మాణానికి, పద్మశాలి సంఘానికి ఆయన చేసిన సేవలు మరిచిపోలేనివని, మన మధ్య ఆయన లేకపోవడం బాధాకరమని అన్నారు. ఆయన వెంట పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు మేరుగు యాదగిరి, స్వతంత్ర కుమార్, మాటేటి లక్ష్మినారాయణ, మాటేటి రవీందర్‌లు ఉన్నారు.

# పెద్దపల్లి వార్త

## పదవీ విరమణ సన్మానం



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**

ఎస్ఓటూజిఎంగా విధులు నిర్వహించి, పదవీ విరమణ పొందిన అబ్దుల్ సలీంను సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలో బుధవారం ఏరియా జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ, ఏరియా ముఖ్య అధికారులు శాలువాలు కప్పి, పూలబొకేలు, జ్ఞాపికలను అందజేసి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ మాట్లాడుతూ అబ్దుల్ సలీం 41 సంవత్సరాలు సింగరేణిలో వివిధ హోదాలలో పని చేసి, అందరి మన్ననలను పొంది, సంస్థకు సేవలు అందించారని, ఆయన శేష జీవితం అష్టఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలోఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, సిఎంఓఎఐ ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఏరియి ఇంజనీర్ నరసింహ రావు, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, సర్వే అధికారి బూక్య దేశాయ్, డిజిఎం పర్చేజ్ హరినారాయణ, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, పర్యావరణాధికారి సురేష్ బాబు, డివైపిఎం వేణుగోపాల్ తదితరులున్నారు.

## ఎస్ఎంఎస్ ప్లాంట్ విస్తరణ పనులకు భూమి పూజ



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**

సింగరేణి ఆర్జీ 3 ఏరియాలోని ఎస్ఎంఎస్ ప్లాంట్ విస్తరణలో భాగంగా చేపట్టిన బిఎండి ట్రక్ షెడ్, సైకిల్ షెడ్, క్వాలిటీ ల్యాబ్, ఎస్ఎంఓ షెడ్ నిర్మాణం కోసం బుధవారం జిఎం ఎన్.సుధాకర రావు ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ చేశారు. రామగుండం రీజియన్‌లో గల ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టల మట్టి వెలికి తీత కోసం ఉపయోగించే పేలుడు పదార్థాలు ప్రస్తుతం ఈ ఎస్ఎంఎస్ ప్లాంట్ నుంచి సంవత్సరానికి 30వేల టన్నులను సరఫరా చేయడం జరుగుతుందనని, ఇంకా దాని అవసర నిమిత్తం ప్లాంట్ సామర్థ్యాన్ని సంవత్సరానికి 60వేల టన్నులను సరఫరా చేసేందుకు అవసరమైన అభివృద్ధి పనులను సుమారు 1 కోటి 80లక్షల వ్యయంతో చేపట్టడం జరిగిందని, నిర్దేశించిన లక్ష్యాలను ప్రతీ ఒక్కరూ భద్రతతో సాధించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి ఎన్.రమేష్, సివిల్ డిజిఎం పద్మ రాజు, మెనేజర్ శరవనన్, సివిల్ డివైఎస్ఈఎన్ రామకృష్ణ, సివిల్ సూపర్ వైజర్ సమ్మయ్యలతోపాటు ఇతర అధికారులు, ఉద్యోగులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**ముత్తారం, ప్రభాతవార్త.**



ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన దేశిని రాజు తండ్రి లింగమూర్తి ఓదెల మండలం మడక గ్రామంలో నివాసముంటూ ఇటీవల మరణించగా మృతుని కుటుంబ సభ్యులను బుధవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ పరామర్శించారు. మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు మూగ రవి తదితరులున్నారు.

# కమలాపూర్ మండలంలో గ్రామపంచాయతీ భవనాల ప్రారంభోత్సవం

**కమలాపూర్, ప్రభాత వార్త:**

గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండలంలోని శంభునిపల్లి, కానిపర్తి, దేశరాజుపల్లి, కన్నూర్ గ్రామాల నూతన గ్రామపంచాయతీ భవనాల ప్రారంభోత్సవంలో ముఖ్య అతిధిగా హజరై భవనాల ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ గ్రామాల అభివృద్ధి పై దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గ్రామాలకు పెద్దపీట వేసి వాటి అభివృద్ధికి కేసీఆర్ శ్రీకారం చుట్టారని అన్నారు. ఒక్కో గ్రామం పై కేసీఆర్ ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టి వాటిని అభివృద్ధి చేశారని అన్నారు. మొదటగా ఎమ్మెల్యే కమలాపూర్ మండలంలోని శంభునిపల్లి గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. కేసీఆర్ హయంలోనే ఈ గ్రామపంచాయతీకి 20 లక్షల నిధులు మంజురయ్యారని అన్నారు. కానిపర్తి గ్రామపంచాయతీ భవనాలతో పాటు రెండు మహిళా భవనాలను కూడా ప్రారంభోత్సవం చేశారు. కన్నూర్ గ్రామపంచాయతీ భవన ప్రారంభంతో పాటు పాఠశాల భవనానికి శంఖుస్థాపన చేశారు. దీంతో పాటు వెలమ సంఘం భవనాన్ని కూడా ప్రారంభించారు. దేశారాజపల్లి గ్రామపంచాయతీ భవనం ప్రారంభించారు. ఒక్కో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి సుమారు 20 లక్షల వరకు నిధులు కేటాయించామని అన్నారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ 6 గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, తప్పకుండా వాటిని అన్నింటిని నెరవేర్చాలని కోరారు. ఎన్నికలకు ముందు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అని కాంగ్రెస్ ప్రకటించిందని, ప్రజలు ఎవరు కూడా 200 యూనిట్ల వరకు బిల్లు చెల్లించవద్దని, విద్యుత్ అధికారులు ఎవరైనా వచ్చి బిల్లు కట్టమని అడిగితే సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడినటువంటి వీడియోలను అధికారులకు చూపించాలని ప్రజలకు సూచించారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమంలో హన్మకొండ జడ్పి చైర్మన్ సుధీర్ కుమార్, జడ్పిటిసి కళ్యాణి లక్ష్మణ్ రావు, ఎంపిపి రాణి శ్రీకాంత్, పిఏసిఎస్ చైర్మన్ సంపత్ రావు, వైస్ చైర్మన్ ఇంద్రసేనా రెడ్డి, కేడిసిసిబి డైరెక్టర్ కృష్ణ ప్రసాద్, ఇంద్రసేనా రెడ్డి, మాజీ జడ్పిటిసి నవీన్, సత్యనారాయణ రావుతో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గీతా కార్మికుడికి తీవ్ర గాయాలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**



కమలాపూర్ మండలం కానిపర్తి గ్రామానికి చెందిన పల్లె రాజయ్య (40) తండ్రి బొంగయ్య గౌడ్ వృత్తిరీత్యా కల్లు అమ్ముకుని జీవనం సాగిస్తున్నాడు. ఎప్పటి లాగే బుధవారం కూడా తాడిచెట్టు ఎక్కి తాటి కొమ్మలు కోస్తుండగా చెట్టుపైన నాగుపాము ఉంది. చెట్టుపై ఉన్న నాగుపాము కాటు వేయడానికి ప్రయత్నించగా దాని నుండి తప్పించుకోవడం కోసం భయంతో మోకు వదిలిపెట్టి క్రిందకు జారడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికంగా ఉన్న గీత కార్మికులు జనగాని రామ్మోహన్, జనగాని అశోక్, రాగాల వెంకన్నలు చెట్టు దగ్గర పడి ఉన్న రాజయ్యను వెంటనే ప్రైవేట్ వైద్య నిమిత్తం హస్పటల్ కి తరలించారు.

# పేద ప్రజలకు అన్నదానం

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

దేవుడి ఆశీస్సులు, ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, జమ్మికుంట మాజీ జడ్పిటిసి అరకాల వీరేశలింగం అన్నారు. ఎమ్మెల్సీగా బల్మూరి వెంకట్ బుధవారం ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో (బొమ్మల గుడి) కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, మాజీ జడ్పిటిసి వీరేశలింగం మాట్లాడుతూ... పేద ప్రజల కోసం విద్యార్థుల సమస్యల పరిష్కారానికి బల్మూరి వెంకట్ చేసిన కృషి వెలకట్టలేనిదని వారు కొనియాడారు. దేవుడి ఆశీస్సులు, ప్రజల ఆశీస్సులతో బల్మూరి వెంకట్ రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చెంది ఉన్నత పదవులు అధిరోహించాలని అన్నారు. బల్మూరికి ఎమ్మెల్సీగా ఎన్నిక కావడానికి ఆశీర్వదించి అండగా నిలిచి తోడ్పాటు అందించిన సిఎం రేవంత్ రెడ్డికి, మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, దుద్దిల్ల శ్రీధర్ బాబు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావుతో పాటు మాజీ జడ్పిటిసి అరకాల వీరేశలింగం, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొలుగూరి సదయ్య, రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పాడి కౌశిక్ రెడ్డి ప్లాన్ రివర్స్

## .. ఎమ్మెల్యే రాకముందే నూతన భవనాలను ప్రారంభించిన సర్పంచులు

**కమలాపూర్, ప్రభాత వార్త:**



సర్పంచుల కాలం బుధవారం నాటికి ముగుస్తుండడంతో హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని పలు గ్రామాలలో నూతన భవనాలను ప్రారంభించ తలపెట్టారు. షెడ్యూల్ ప్రకారం బుధవారం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రారంభోత్సవాలకు హాజరుకావాల్సి ఉండగా పర్యటన రద్దుకావడంతో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రారంభించడానికి ప్లాన్ చేశారు. శంభునిపల్లి, కానిపర్తి, దేశరాజుపల్లి, మాదన్నపేట, కన్నూరు గ్రామాలలో నూతన భవనాలు ప్రారంభం చేస్తామని తెలిపారు. కానీ బిఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచ్ మాట్ల రవీందర్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి రాకముందే గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అటు మాదన్నపేట గ్రామంలో మహిళా సంఘాల భవనాన్ని గ్రామ సర్పంచ్ చరణ్ పటేల్ ప్రారంభించారు. పక్క గ్రామంలో కార్యక్రమానికి హాజరైనా పాడి కౌశిక్ రెడ్డి ప్లాన్ రివర్స్ అయిందని సర్పంచుల పదవీకాలం ముగిసిన తర్వాత పార్టీలో ఉంటారో లేదో అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే రాకముందే గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించడంపై మండల వ్యాప్తంగా చర్చాంశనియమైంది.

# బిజిగిరి షరీఫ్ దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు, పేద ప్రజలకు అన్నదానం

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ గ్రామంలోని దర్గాలో కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ మైనార్టీ ఇంచార్జ్ ఎండి. సలీం పాషా ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైనా బల్మూరి వెంకట్ బుధవారం ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు చేసి పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ మైనార్టీ ఇంచార్జ్ ఎండి. సలీం పాషా మాట్లాడుతూ పేద ప్రజల కోసం విద్యార్థుల సమస్యల పరిష్కారానికి బల్మూరి వెంకట్ చేసిన కృషి వెలకట్టలేనిదని కొనియాడారు. దేవుడి ఆశీస్సులు, ప్రజల ఆశీస్సులతో బల్మూరి వెంకట్ రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చెంది ఉన్నత పదవులు అధిరోహించాలని అన్నారు. బల్మూరికి ఎమ్మెల్సీగా ఎన్నిక కావడానికి ఆశీర్వదించి అండగా నిలిచి తోడ్పాటు అందించిన సిఎం రేవంత్ రెడ్డికి, మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, దుద్దిల్ల శ్రీధర్ బాబు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి అరకాల వీరేశలింగం, వొల్లాల శ్రీనివాస్, జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వెంకన్న, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రియింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

పెండింగ్ లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రియింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జమ్మికుంట పట్టణంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి లద్దునూరి విష్ణు అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ హజరై మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ప్రభుత్వ విద్యావ్యవస్థను నాశనం చేసే విధంగా విద్యను కాషాయికరణ చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని విమర్శించారు. దేశంలో జాతీయ విద్యావిధానం వల్ల దాదాపు 90 శాతం విద్యార్థులు నాణ్యమైన విద్య పొందే హక్కును కోల్పోతారని, విద్యా, వ్యాపారీకరణ వలన ఎస్సి, ఎస్టి, ఓబిసి, మైనార్టీలకు, సామాజిక న్యాయం దూరం చేస్తూ రాష్ట్రాల హక్కులను కాలరాసే విధంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ లు దాదాపు 5 కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయని, వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ ను విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయాలని, అద్దె భవనాల్లో ఉన్న పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని, అలాగే సంక్షేమ హాస్టల్ లో మెస్ చార్జీలు పెంచాలని, పెండింగ్ లో మెస్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన



రాము యాదవ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు హరీష్, శంకర్, కుమార్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలను తొలగించిన జమ్మికుంట మున్సిపాలిటీ అధికారులు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట మున్సిపాలిటి పరిధీలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ప్రభుత్వ భూమిలో అక్రమ గోడ నిర్మాణం చేసిన కట్టడాన్ని మున్సిపాలిటీ అధికారులు జెసిబి వాహనంతో తొలగించారు. జమ్మికుంటకు చెందిన లింగంపల్లి శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హౌసింగ్ బోర్డ్ కాలనీలో నివసిస్తున్న తూడి రవిచందర్ రెడ్డి అనే వ్యక్తి ప్రభుత్వ స్థలంలో అక్రమంగా తన ఇంటి కాంపౌండ్ వాల్ నిర్మించడం జరిగిందని, అట్టి అక్రమ కట్టడాన్ని తొలగించి ప్రభుత్వ ఆస్తిని కాపాడవలసిందిగా చేసిన ఫిర్యాదు మేరకు మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ వెంటనే స్పందించి హౌసింగ్ బోర్డ్ కాలనీకి సంబంధించిన గృహాల ప్లానింగ్ మ్యాప్ ని పరిశీలించి అక్రమ కట్టడం జరిగిందని భావించి మున్సిపల్ సిబ్బందిని పంపించి ప్రభుత్వ స్థలంలో నిర్మించిన అక్రమ కట్టడాన్ని జెసిబి వాహనంతో తొలగించి ప్రభుత్వ భూమిని అక్రమించకూడదని నోటిస్‌తో కూడిన బోర్డుని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ



ఆస్తులను ఎవరైనా ఆక్రమించిన, ఆక్రమించాలని చూసినట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# నేటి నుండి 200 యూనిట్ల లోపు బిల్లులు చెల్లించకండి.. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**వీణవంక, ప్రభాత వార్త:**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాల అభివృద్ధికి కృషి చేశారని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కొనియాడారు. వీణవంక మండలంలోని దేశాయిపల్లి నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి కేసీఆర్ ప్రభుత్వం 20 లక్షలు కేటాయించడంతో నిర్మాణాన్ని పూర్తి చేయడంతో పాటు గురువారం సర్పంచుల పదవి కాలం ముగుస్తుండడంతో దీనికి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డితో పాటు జడ్పి చైర్మన్ విజయలు ముఖ్య అతిథిగా హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి తోనే దేశాభివృద్ధి జరుగుతుందని నమ్మి కేసీఆర్ గ్రామాలకు పెద్దపీట వేశారని అన్నారు. సర్పంచుల పదవీకాలం ముగిసే సమయంలో వారిని గౌరవించాలనే ఉద్దేశ్యంతో వారి హయంలోనే ప్రారంభోత్సవం చేశామని అన్నారు. నియోజకవర్గంలోని 106 గ్రామ పంచాయతీలు, రెండు మున్సిపాలిటీల అభివృద్ధిలో ముందుంటానని అన్నారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించుకునే వారెవరు బిల్లులు చెల్లించకూడదని, గతంలోనే రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి విద్యుత్ బిల్లులు కట్టవద్దని చెప్పారని, ఎవరైనా అధికారులు బిల్లులు కోసం వేధిస్తే సిఎం వీడియోతో పాటు తన వీడియోను చూపించాలని అన్నారు. ఆరు గ్యారంటీల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని, వెంటనే అమలు చేయాలని



ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం సర్పంచ్‌లతో పాటు పాలకవర్గాన్ని ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్పిటిసి వనమాల సాధవా రెడ్డి, సర్పంచ్ జ్యోతి సురేందర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, ఎంపిడివో కె. శ్రీనివాస్, ఎంపివో ప్రభాకర్, ఉప సర్పంచ్ నల్ల తిరుపతి రెడ్డితో పాటు వివిధ గ్రామాల బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీని అడ్డుకోవడం సిగ్గుచేటు

## - ఫోరం జిల్లా అధ్యక్షులు ఐలయ్య యాదవ్

**ఓదెల, ప్రభాత వార్త:**

ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీని అడ్డుకోవడం సిగ్గుచేటు అని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ పేర్కొన్నారు. బుధవారం ఓదెల మండలం కోలనూర్ రైల్వే గేట్ దగ్గర తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. దాసోజు శ్రావణ్ కు చేతగాక కోర్టుకు వెళ్ళి ఎమ్మెల్సీ పదవులని అడ్డుకోవడం తగదు అని, మా ఉద్యమకారుల ఫోరానికి గుండెకాయ ప్రొఫెసర్ కోదండరాం అని, ప్రజా సంఘాలు పార్టీలకతీతంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ప్రజా యుద్ధనౌక గద్దర్ ఆనాడు ప్రగతి భవన్ లోపలికి పోనివ్వకుండా అడ్డుకున్న చరిత్ర గత ప్రభుత్వానిది అని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారునికి ప్రొఫెసర్ కోదండరాం కు ఎమ్మెల్సీ ప్రకటించి గౌరవించారని, గద్దర్ కుటుంబానికి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి ఆయన విగ్రహాన్ని హైదరాబాద్ నెలకొల్పి గొప్పగా



చాటుకున్నది రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని, ఉద్యమకారులకు అండగా ఉండటాన్ని టిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జంగం కొమురయ్య యాదవ్, జిగురు రాజేందర్, పెద్దిరెడ్డి భగవాన్ రెడ్డి, బండారి చంద్రయ్య, జంగం రాజకొమురయ్య, కనుకుట్ల కనకయ్య, యాదగిరి స్వామి, డివిడి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల సేవలు మరువలేనివి

**జడ్పీటీసీ కాసుగంటి రాజేంధర్ రావు**

పెగడపల్లి, ప్రభాతవార్త : గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల సేవలు మరువలేనివి అని జడ్పీటీసీ కాసుగంటి రాజేంధర్ రావు, ఎంపీపీ గోలి శోభ సురేంధర్ రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సర్పంచ్ పదవి కాలం ముగుస్తుంటంతో సర్పంచ్‌లను, ఉప సర్పంచ్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతి సర్పంచ్ ఐదు సంవత్సరాల కాలంలో గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించారని వారి సేవలు మరువలేని అని అన్నారు. గ్రామాల సర్పంచ్‌లు మాజీ సర్పంచ్‌లైన తర్వాత కూడ గ్రామాల సమస్యలు అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకవచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.ఏ పారూఖ్, ఎంపిడివో పుల్లయ్య, ఎంపివో మహేంధర్, సూపర్‌డెంట్ చక్రధర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీ సభ్యులు చింతకింది అనసూర్య, మందపెల్లి అంజయ్య, అధికారులు తదితరులు పాల్గొన్నాను.



# మంథని వార్త

# పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్యాయత్నం

## జాపర్ఖాన్పేటలో సంచలనంగా మారిన సెల్ఫీ వీడియో

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త**

: కాల్వశ్రీరంపూర్ పంచాయతీ విషయంలో కొందరు గ్రామ పెద్దలు వేధిస్తున్నారని భరించలేక ఓ వ్యక్తి పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన కాల్వశ్రీరాంపూర్ మండలం జాఫర్ ఖాన్‌పేటలో జరిగింది. జాఫర్ ఖాన్‌పేట గ్రామానికి చెందిన బొజ్జల శివకృష్ణ సెల్ఫీ వీడియో తీసుకుంటూ ఆత్మహత్యాయత్నానికి పాల్పడి భూ పంచాయతీ విషయంలో పెద్దమనుషులు వేధింపులకు గురి చేస్తున్నారని సెల్ఫీ వీడియోలో తెలిపారు. బొజ్జం శివకృష్ణ అనే వ్యక్తికి కొంతమందికి భూ విషయంలో ఐదు సంవత్సరాల క్రితం పోలీస్ స్టేషన్లో జరిగిన పంచాయతీ పెద్ద మనుషులు పంచాయతీ చేయకుండా డబ్బులు కోసం వేధిస్తున్నారని సోషల్ మీడియాలో పెట్టిన వీడియో వైరల్ ఆవుతుంది. కొందరు గమనించి శివకృష్ణను పెద్దపల్లి ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.



# హరిపురంలో ఉచిత కంటి పరీక్ష క్యాంపు

**ఓదెల, ప్రభాత వార్త:**




ఓదెల మండలం హరిపురం గ్రామంలో సర్పంచ్ గుండేటి మధు యాదవ్ స్నేహితుడు డాక్టర్ నవాజ్ సహాయంతో పెద్దపల్లి లోని నక్షత్ర ఐ హస్పటల్ ఆధ్వర్యంలో హరిపురం గ్రామంలో ఉచిత కంటి పరీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుండేటి మధు యాదవ్ మాట్లాడుతూ... నా స్నేహితుడు నవాజ్ ను కోరగానే హరిపురం గ్రామంలో ఉచిత కంటి పరీక్ష క్యాంపును ఏర్పాటు చేయగా కంటి చూపు మందగించిన వారు ఆనందంతో కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా నక్షత్ర హస్పటల్ డాక్టర్ కు, సిబ్బందికి అభినందనలు తెలిపారు.

# బిఎస్‌పి పార్టీ మండల అధ్యక్షులుగా పల్లె రాకేష్

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన పల్లె రాకేష్ ను బహుజన్ సమాజ్ పార్టీ ఓదెల మండల అధ్యక్షులుగా పల్లె రాకేష్ ను నియోజకవర్గ అధ్యక్షులు బొంకూరి దుర్గయ్య నియమించారు. ఈ సందర్భంగా రాకేష్ మా ట్లాడ ుతూ... రాబోయే ఎన్నికల ్లో బహుజన్ సమాజ్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తానని, బహు జనులు అదీపత్య పాలకుల కుట్రలను తెలుసుకోవాలని అన ్నారు. తన నియామకానికి సహ ాకరించిన పార్టీ నాయకులందరికి, తనపై నమ్మకం ఉంచి పదవి ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాములు తెలిపారు. బిఎస్‌పి పార్టీ మండల పార్టీ అధ్యక్షునిగా పల్లె రాకేష్ నియామకం పట్ల పార్టీ నాయకులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.



# నేడు గ్రామ పంచాయతీలో కొలువుదీరనున్న ప్రత్యేక అధికారులు

చందుర్తి, ప్రభాతవార్త.

గ్రామ సర్పంచ్‌ల పదవీ కాలం గురువారంతో ముగుస్తుండగా, ప్రత్యేకాధికారులు కొలువుదీరనున్నారు. చందుర్తి మండలంలో 19 గ్రామ పంచాయతీలకు గాను 19 మంది ప్రత్యేకాధికారులను నియమించేందుకు మండల పరిషత్ అధికారులు ప్రత్యేక అధికారుల వివరాలను సిద్ధం చేసి, జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ప్రతి గ్రామానికి గెజిటెడ్ అధికారిని నియమించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ మండల స్థాయిలో గెజిటెడ్ అధికారులు లేకపోవడంతో నాన్ గెజిటెడ్ అధికారులను కూడా ప్రత్యేకాధికారులుగా నియమించేందుకు జిల్లా అధికారులకు సిఫారసు చేశారు. మండలంలో కొంత మంది మాత్రమే గెజిటెడ్ అధికారులు ఉండటంతో వ్యవసాయ విస్తీర్ణ అధికారులను, సీనియర్ అసిస్టెంట్లను, ఇతర శాఖ అధికారులను కూడా ప్రత్యేక అధికారులుగా నియమించాలని అధికారులు యోచిస్తున్నారు. గతంలో ఒక్కొక్క అధికారికి రెండు నుంచి మూడు గ్రామాలు ఉండేవి. పరిపాలన సౌలభ్యం కోసం ప్రస్తుత ప్రభుత్వం గ్రామానికి




ఒక ప్రత్యేక అధికారిని నియమించనుంది. గురువారం సాయంత్రం ఐదు గంటల వరకు గ్రామ సర్పంచ్‌ల పదవీ కాలం ఉండటంతో ఆ తరువాత నుంచి ప్రత్యేక అధికారులు గ్రామాల్లో బాధ్యతలు చేపట్టనున్నారు. గురువారం ప్రత్యేక అధికారులకు కేటాయించిన గ్రామాలను వెల్లడిస్తామని ఎంపిడిఓ రవీందర్ తెలిపారు.

# పాలక వర్గం సభ్యులకు సన్మానం

పాలకుర్తి, ప్రభాతవార్త.



మండలంలోని పుట్నూర్‌లో పదవీ విరమణ పొందుతున్న పాలక వర్గం సభ్యులను సర్పంచ్ రావు శారద సాగర్ శాలువాతో సత్కరించారు. పంచాయతీ పాలక వర్గాల పదవీ కాలం నేటితో ఐదు సంవత్సరాలు పూర్తవుతున్నందున గెలిచిన వార్డు సభ్యులందరూ పదవీ విరమణ పొందుతున్నారు. ఈ నేపథ్యంలోనే తన ఐదు సంవత్సరాల పదవీ కాలంలో సహకరించిన అందరినీ సర్పంచ్ రావుల శారద సాగర్ సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన అభివృద్ధిని వార్డుల వారిగా సర్పంచ్ వివరించారు. పంచాయతీ కార్యదర్శిని, పంచాయతీ సిబ్బందిని కూడా సర్పంచ్ సన్మానించారు.

# ప్రజా యుద్ధ నౌక గద్దర్‌కు ఘన నివాళి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఐదు దశాబ్దాలు గొంతుకతో, గజ్జల సవ్వడితో తెలంగాణను నిత్య చైతన్యంగా ఉంచిన సాంస్కృతిక వారియర్ ప్రజా యుద్ధ నౌక గద్దర్ జయంతి వేడుకలను పెద్దపల్లిలోని అమరవీరుల స్థూపం వద్ద బుధవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ బిసి సంఘం నాయకులు, మున్నూరు కాపు యూత్ రాష్ట్ర కన్వీనర్, జెఎన్‌టియు హెచ్ జెఏసి స్టేట్ కన్వీనర్ ఆకుల స్వామి వివేక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా యుద్ధ నౌక గద్దర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ పోరాట యోధుడు, తాడిత, పీడిత ప్రజల కోసం నిరంతరం పోరాటం చేసిన గొప్ప వ్యక్తి, సమాజంలో అసమానతలను తొలగించాలని పోరాటం చేసిన యోధుడు గద్దర్ అని అన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజ కోసం నిరంతరం పోరాటం చేసిన నాయకుడు గద్దర్ అని, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని అన్నారు.

# మున్సిపల్ సాధారణ సమావేశం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం బుధవారం జరిగింది. సాధారణ సమావేశంలో 27 ఏజెండా అంశాలకు గాను 27 అంశాలను మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. ఏకగ్రీవంగా తీర్మాణం చేసినందుకు కౌన్సిల్ సభ్యులకు, కో ఆప్షన్ సభ్యులకు చైర్ పర్సన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, వైస్ చైర్ పర్సన్ నజ్మీన్ సుల్తానా మోబిన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ మేనేజర్ శివ ప్రసాద్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గీత కార్మికునికి గాయాలు

పాలకుర్తి, ప్రభాతవార్త.



మండలంలోని జయ్యారం గ్రామంలో ఈత చెట్టుపై నుంచి పడి బుర్ర లక్ష్మీనర్సయ్య అనే గీత కార్మికుడు గాయపడ్డాడు. రోజూవారిగానే ఈత చెట్టు ఎక్కి కల్లు గీసే ప్రయత్నంలో ఉన్న లక్ష్మీనర్సయ్య అదుపు తప్పి ఈత చెట్టుపై నుంచి పడటంతో గాయాలు అయ్యాయి. అతన్ని చికిత్స కోసం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఎమ్మెల్సీని ఘనంగా సన్మానించిన రాష్ట్ర ఎస్సి సెల్ కన్వీనర్ దొంత రమేష్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



రాష్ట్ర టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌గౌడ్ నూతన ఎమ్మెల్సీగా బుధవారం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా హుజురాబాద్ పట్టణానికి చెందిన మాజీ రాష్ట్ర ఎస్సి సెల్ కన్వీనర్, తిరుమల తిరుపతి దేవస్థానం తెలంగాణ సందానకర్త దొంత రమేష్ ఎమ్మెల్సీ మహేష్‌గౌడ్‌కు తిరుమల శ్రీవారి పట్టువస్త్రాలు అందజేసి, తీర్థ ప్రసాదాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దొంత రమేష్ హుజురాబాద్ నియోజకవర్గంలో పేరుపోయిన సమస్యలపై సంపూర్ణ సహకారం అందించాలని, నియోజకవర్గ అభివృద్ధికి చేయూతనివ్వాలని మహేష్‌గౌడ్ విన్నవించారు. హుజురాబాద్‌కు తన సంపూర్ణ సహకారం అందజేస్తానని మహేష్‌గౌడ్ అభయం ఇచ్చినట్లు దొంత రమేష్ తెలిపారు.

# ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులను సత్కరించిన జాతీయ బిసి సంఘ నాయకుడు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మినారాయణ, రేణికుంట ప్రవీణ్‌లను జాతీయ బిసి సంఘం నాయకులు, మున్నూరు కాపు యూత్ రాష్ట్ర కన్వీనర్, జెఎన్‌టియు హెచ్ జెఏసి స్టేట్ కన్వీనర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ కునారం రోడ్డులోని నివాసంలో బుధవారం ఘనంగా శాలువా కప్పి, పూలమాల వేసి సత్కరించారు. తెలంగాణ ఉద్యమంలో అహర్నిషలు పని చేసిన ఉద్యమ సహచరులు కమిషన్ సభ్యులుగా నియామకం కావడం పట్ల ఆకుల స్వామి వివేక్ పటేల్ తన సంతోషాన్ని వెల్లిబుచ్చారు. కార్యక్రమంలో జక్కుల రాజేశం, కోమిటిపల్లి రాజేందర్ నేత, నిమ్మతి మహేందర్ పటేల్ తదితరులున్నారు.

# వాహనం చెట్టుకు ఢీకొట్టిన ఘటనలో ఒకరు మృతి..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామ శివారులో కరీంనగర్ జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారుజామున బొలేరో వాహనం అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టిన సంఘటనలో డ్రైవర్ గురుదాస్ సింగ్ దార్ (53) అక్కడిక్కడే మృతి చెందాడు. క్లీనర్‌కు తీవ్ర గాయాలు కావడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బొలేరు వాహనంలో విజయవాడ నుండి చంద్రపూర్‌కు రొయ్యలు రవాణా చేస్తున్న ఈ వాహనం ప్రమాదానికి గురైనట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపాం

# మద్యం మత్తులో బిల్డింగ్‌పై నుంచి పడ్డ భక్తుడు

**- తీవ్రంగా గాయాలు, ఆసుపత్రికి తరలింపు**

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ రాజన్నను దర్శించుకునేందుకు వచ్చిన ఓ భక్తుడు బుధవారం మద్యం మత్తులో బిల్డింగ్ పై నుంచి పడ్డాడు. వరంగల్ జిల్లాకు చెందిన రవీందర్ అనే భక్తుడు తన కుటుంబంతో వేములవాడ రాజన్న దర్శనానికి వచ్చి స్థానిక నందీశ్వర కాంప్లెక్స్‌లోని మొదటి అంతస్తులో గదిని అద్దె తీసుకున్నాడు. మొక్కులు తీర్చుకున్న అనంతరం మద్యం సేవించిన అతను మద్యం మత్తులో నందీశ్వర కాంప్లెక్స్‌లోని మొదటి అంతస్తులో కింద పడిపోయాడు. దీంతో అతనికి తీవ్రంగా గాయాలు అయ్యాయి. గాయపడ్డ రవీందర్‌ను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

పెద్దపల్లి, ప్రభాతవార్త.



తెలంగాణ ప్రభుత్వ లెక్చరర్స్ అసోసియేషన్ 359 పెద్దపల్లి జిల్లా కమిటీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను డిఐఇఓ కల్పన, డిఇసి మెంబర్స్ మదర్, శ్రీధర్ చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఐఇఓ కల్పన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల అభివృద్ధికి అధ్యాపకులు మరింత కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆమెను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశం, ప్రధాన కార్యదర్శి ఇ.శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ ఎన్.రామకృష్ణ, ట్రెజరీ నరేష్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ దేవేందర్, వైస్ ప్రెసిడెంట్ విజయేందర్, అసోసియేటెడ్ ప్రెసిడెంట్ రమేష్, లేడీస్ సెక్రటరీ అశ్విని, జాయింట్ సెక్రటరీ శ్రావణి, ఈసి మెంబర్స్ వనిత, శ్రీలత పాల్గొన్నారు.